వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 22, జూన్ 2024 | 16 పేజీలు




# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**



16 పేజీలో

*మహబూబాబాద్,ప్రభాతవార్త*

వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబల కుండా సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై తీసుకోవాల్సిన



# పంచాయతీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

2 వివరాలు లో..

- స్థానిక సర్పంచ్ ఎన్నికలపై చర్చోపచర్చలు
- ఆశావాహుల్లో అయోమయం
- గత పంచాయతీ ఎన్నికల్లో అధికశాతం టీఆర్ఎస్ సర్పంచ్‌లే
- మళ్లీ పోటీకి సిద్ధమంటున్న మాజీ సర్పంచ్‌లు
- పాత రిజర్వేషన్లు కొనసాగేనా..? కొత్తవి వచ్చేనా..?

*మరిపెడ, ప్రభాతవార్త*

2018పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గత పంచాయతీ ఎన్నికలు 2019జనవరిలో జరిగాయి. 2024జనవరి 31న ప్రస్తుత గ్రామపంచాయతీ పాలకవర్గం కాలం ముగిసిపోయింది. దీంతో జిల్లా అధికారులు సామాజిక వర్గాల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాల్లో రిజర్వేషన్లపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. గత ఎన్నికల రిజర్వేషన్లేనే కొనసాగిస్తారా లేదా కొత్త రిజర్వేషన్లు ప్రకటిస్తారా అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. సర్పంచ్ ఎన్నికల కోసం ఆశావాహులు సిద్ధమవుతున్నారు. స్థానిక నాయకులు రిజర్వేషన్లపై టెన్షన్ పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం సవరణ చేసి రిజర్వేషన్లను పది సంవత్సరాలకు మార్చింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అవి మారుస్తారా లేదా పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారా అనేది ఎన్నికల



# రైతు నేస్తం సీఎం రేవంత్

- ఏకకాలంలో రైతు రుణమాఫీపై క్యాబినేట్ నిర్ణయం
- రెండు లక్షలు రూపాయలు ఏకకాలంలోనే
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు



16 పేజీలో

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ/వరంగల్*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతులకు రుణమాఫీపై శుక్రవారం జరిగిన క్యాబినేట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలు నెరవేర్చడంతో పాటు పారదర్శకమైన ప్రజాపరిపాలన అందించడంలో సీఎం రేవంత్‌రెడ్డి దూకుడు పెంచారు. ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధే ద్యేయంగా ఏఐసిసి అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ తెలంగాణలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అభయహస్తం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పకడ్బంధీగా అమలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం అయ్యాడు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన విషయం విధితమే. నూటికి 70 శాతంపైగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్న కర్షకుల కన్నీటిని తీర్చడానికి రైతు రుణమాఫీ చేస్తామని నాటి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం నాడు ఏక కాలంలో లక్షరూపాయలు రుణమాఫీ చేసిన విషయం విధితమే. కాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా అన్నదాతలను ఆదుకుంటామని రూపాయలు 2లక్షల రుణమాఫీని

# గిరిజన ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించాలి

16 పేజీలో

- షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి కృషి చేయాలి
- ములుగును ఎకో టూరిజం హబ్‌గా మారుస్తా
- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్
- ములుగు జిల్లా పరిపాలనాధికారి టి.ఎస్ దివాకర



*ప్రభాతవార్త ములుగు:*

గిరిజన ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించాలని, స్వయం ఉపాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు

# 'యోగా'నందం

2 పేజీలో

- యోగాతో ఒత్తిళ్ల నుంచి ఉపశమనం
- శారీరక, మానసిక సమస్యలకు దూరం
- ప్రజల్లో నానాటికీ పెరుగుతున్న ఆదరణ
- ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించా లంటే ప్రతి ఒక్కరికీ ఉరుకులు, పరుగుల జీవన విధానం తప్పనిసరిగా మారింది. పని ఒత్తిడి, ఆర్థిక సమ స్యలు, కుటుంబ బాధ్య తలు వంటి వాటితో మానసిక ప్రశాంతత కొరవడింది. దీంతో అనేక రకాల అనారోగ్య సమస్య లకు గురవుతున్నారు. ఈ



# పంచాయతీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

మొదటి పేజి తరువాయి



నిర్వహిస్తారా అనేది ఎన్నికల సంఘం తేల్చాల్సి ఉంది. పాత రిజర్వేషన్ కొనసాగిస్తే ప్రస్తుతం ఉన్న సర్పంచ్‌లే మళ్లీ పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు గ్రామాల్లో తెలుస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. గత పది సంవత్సరాల కాలంలో 90శాతం గ్రామాల్లో టీఆర్ఎస్ సర్పంచ్‌లే ఉన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లు మారిస్తే వారి ఆశలు అడియాశలయ్యే అవకాశం ఉందని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నాయి. మరిపెడ మండలంలో 44 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రస్తుత సర్పంచ్‌ల పదవికాలం ముగిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం గ్రామపంచాయతీల్లో గ్రామాల వారిగా ఓటరు నమోదు కార్యక్రమంతో పాటు ఓటరు లిస్టు నివేదికను సిద్దం చేశారు. గ్రామాల్లో, మండల కేంద్రాల్లో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ముందుగానే వారివారి నాయకులతో నేనంటే నేను అనే చర్చలు మొదలుపెట్టినట్లు అనధికార సమాచారం. కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకులు పార్టీ బడా నాయకులను కలసి సర్పంచ్ పదవులు తమకే కేటాయించాలని మొరపెట్టుకున్నట్లు తెలుస్తుంది. డోర్నకల్ నియోజకవర్గంలో మాత్రం టిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ ఓటమి పాలుకావడంతో కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రునాయక్ విజయం సాదించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ పట్టుసాదించే దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. పార్టీకోసం కష్టపడి ప్రజల్లో ఉంటున్న స్థానిక నాయకులను గుర్తించి ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా స్థానికసంస్థల ఎన్నికల్లో స్థానికంగా ఉంటూ తమ సమస్యలను తీర్చే వ్యక్తులపై దృష్టిసారించి కష్టపడే వ్యక్తులనే గెలిపించే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు మేము సిద్దమే అంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ జెండా ఎగురవేస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# అవినీతికి ఆనవాళ్ళు, హైవే రోడ్డు పనులు

**-పనులను పరిశీలన చేయని అధికారులు**
**-రోడ్డు వెడల్పు అసంపూర్తిగా చేయడంతో ప్రయాణికులు అవస్థలు**
**-నత్తనడకన చేస్తున్న సైడ్ కాల్వ పనులతో స్థానికులు ఇక్కట్లు**
**-వెల్లువెత్తుతున్న విమర్శలు**

మేడారం,ప్రభాతవార్త : అవినీతికి ఆనవాళ్ళుగా ఉందంటే హైవే రోడ్డు పనులను పలు గ్రామాల ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులతో తాడ్వాయిలోని హైవే రోడ్డు ఎల్లప్పుడూ రద్దీగా ఉంటుంది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయనే ఉద్దేశ్యంతో రాత్రి సమయంలో ప్రయాణికులు పట్టణాల నుంచి బస్సు దిగి బస్టాండ్‌కు వెళ్తుంటారు. లైట్ల వెలుతూరు లేక చీకట్లో ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వాళ్ళకు సౌకర్యంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కిలోమీటర్ వరకు రోడ్డు వెడల్పు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఏడున్నర కోట్లను మూడు సంవత్సరాల క్రితమే మంజూరు చేశారు. అదికారులు పట్టించుకోక కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. జాతర



సమీపంగా హడావుడిగా పనులు చేసి రోలర్‌తో తొక్కించకుండా చేతులు దులుపుకున్నారు. ఈ పనులను చేసిన కాంట్రాక్టర్ కూడా ఇష్టారాజ్యంగా చేసి వదిలివేశారని స్థానికులు అంటున్నారు. రోడ్డు వెడల్పు చేసినప్పటికి రోడ్డుకు ఇరువైపుల గల ప్రయాణికుల బైకులను ఆపితే వాటి స్టాండ్‌లు దిగబడి కందకాలు అవుతున్నాయి. నాణ్యత లేకుండా ఉందని అంటున్నారు.



మధ్యన లైటింగ్‌లు ఏర్పాటు చేసి చీకటి లేకుండా సౌకర్యం కల్పించాల్సిన పనులను చేయకుండా నిలిపివేశారు. లైట్ల కోసం ఏర్పాటు చేసిన డివైడర్ నిర్మాణం కూడా నాణ్యత లేకుండా చేశారు. చిన్న చిన్న వాహనాలు తగలడంతో అక్కడక్కడ కూలిపోయింది. నాలుగు నెలల క్రింద చిన్న చిన్న వాహనాలు తగిలి డివైడర్ కూలిపోయిన సంఘటనలు ఉన్నాయి. కాంట్రాక్టర్‌లకు ఈ విషయం తెలిసినప్పటికి కూలిపోయిన డివైడర్‌లను తరిగి నిర్మించకుండా వదిలి వేశారు. రోడ్డు పనులే కాకుండా డివైడర్ నిర్మాణ పనులు కూడా నాణ్యత లేకుండా చేయడం మూలంగా అక్కడక్కడ కూలిపోతుంది. ఆశ్రమ పాఠశాల వైపున బస్టాండ్ వద్ద సైడ్ కాలువను నిర్మించడం మొదలుపెట్టారు. కానీ ఈ మేస్త్రీలు ఎక్కువగా లేకపోవడంతో పనులన్ని నత్తనడకన చేస్తున్నారు. ఇండ్ల ముందట సైడ్ కాలువ పనులు గోడల వరకు చేసి స్లాబ్ నిర్మించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల నుంచి బయటకు వెళ్ళాలంటే కాలువ గోడలు దాటి బయటకు వెళితే అదుపు తప్పి కిందపడి కాళ్ళు విరిగే అవకాశాలు ఉన్నాయని భయాందోళనకు గురవుతున్నారు. సీపీయం జిల్లా నాయకుడు దాసరి కృష్ణ కాలువ పనులను పరిశీలించారు. ఈ పనులన్ని ఇష్టారాజ్యంగా చేస్తున్నారని స్థానికులకు ఇబ్బందులు కలిగే విధంగా చేయడం మూలంగా ఏ మాత్రం బాగలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులుపట్టించుకుని పనులను పరిశీలించినట్లు అయితే కాంట్రాక్టర్ కూడా పనులను నాణ్యతగా చేయాల్సి ఉంటుందని అంటున్నారు. లేదంటే ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# 'యోగా'నందం

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో సనాతన జీవన విధానంలో భాగమైన యోగాపై ప్రజలు దృష్టి సారిస్తున్నారు. యోగాతో లభించే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగను ప్రోత్సహిస్తోంది. ప్రతీ ఏటా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా యోగాపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.













## నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలి

**-జిల్లా జడ్జి చంద్రశేఖరప్రసాద్**

మహబూబాబాద్,జూన్21,ప్రభాతవార్త



యోగా నిత్యజీవితంలో ఒక భాగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకోర్టులో యోగా డే నిర్వహించి న్యాయమూర్తులతో కలసి యోగా చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ యోగా అనేది పూరాతనం నుండి భారతదేశంలో ఒక భాగమై ఉందన్నారు. యోగాసనాలు వేయడం వలన శరీరం తెలికై పనిలో ఉత్సాహం పెరుగుతుందన్నారు. ప్రతిరోజు కనీసం 20నిమిషాలైన యోగా చేయా లని తద్వారా శరీరం దృఢంగా ఉండడమే కాకుండా మానసికంగా ఆనందంగా ఉండోచ్చన్నారు. నిత్యం ఎదో ఒక వృత్తితో బిజిబిజిగా జీవన విధానం అలవర్చుకున్న తరుణంలో శరీరం యొక్క ఆకృతి మారి పోతుందని వయసు రిత్యా శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగా తప్పనిసరి అన్నారు. అనంతరం యోగా గురువులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ప్లీడర్ కొంపల్లి వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి క్రాంతికుమార్, సూపరింటెండెంట్ అమరేందర్, కోర్టు ఉద్యోగులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసే సాధనమే యోగ

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద**

వరంగల్, ప్రభాతవార్త :



తనువు, మనస్సు ఆత్మను ఏకం చేసే సాదనమే యోగ అని జిల్లా కలెక్టర్ సత్యశారదా పేర్కొన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ పట్టణంలోని ఓసిటీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం, జిల్లా యువజన క్రీడల, ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగ దినోత్సవం యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారని అన్నారు. భారతీయ జీవన విధానంలోనే యోగా ఇమిడిఉయ్యి, దైనందిన జీవితంలో మనం చేసే ప్రతి పనిలో యోగ ఉందన్నారు. కలెక్టర్, అధికారులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో ఎం.డీ అయూబ్అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, డీఎస్వో సత్యవాణి, జీఎం ఇండస్ట్రీస్ నరసింహామూర్తి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, ఎన్‌వైకే కో.ఆర్డినేటర్ అన్వేష్, అశోక్‌కుమార్, డీసీఎస్వో శివప్రసాద్‌రెడ్డి, మెప్మా డీసీఎం రేణుక, నగర ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలను సందర్శించిన హుసేన్‌నాయక్

## ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు పారితోషికాలు

## స్వంత మండలంలో తొలి అధికారిక పర్యటన

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*





మండలంలోని దామరవంచ గిరిజన బాలుర గురుకుల విద్యాలయం, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాలను జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ శుక్రవారం సందర్శించారు. గురుకులాల్లోకి అడుగిడిన హుసేన్‌నాయక్‌కు సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. సందర్శన సందర్భంగా గురుకులాల ప్రాంగణాల్లో ఆయన అధికారులతో కలిసి మొక్కలు నాటారు. హుసేన్‌నాయక్ పర్యటన వివరాలిలా ఉన్నాయి. తన పర్యటనలో భాగంగా తొలుత దామరవంచ గురుకులాన్ని సందర్శించిన హుసేన్‌నాయక్ ప్రాంగణంలో కలియదిరిగి తరగతిగదులు, డార్మెటరీహాల్స్, కిచెన్ షెడ్స్, స్నానపుగదులు, మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణను పరిశీలించారు. సమస్యలపై ప్రిన్సిపాల్ ముత్తయ్యను అడిగి తెలసుకున్నారు. అనంతరం గురుకుల ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గురుకులాల ద్వారా ఒక ఉన్నత లక్ష్యంతో చదువులు కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అభిలషించారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి ఈ గురుకులంలో ఎస్ఎస్‌సి, ఇంర్మీడియట్ వార్షిక పరీక్షల్లో గురుకులం ప్రథమస్థానంలో నిలిచే విద్యార్థికి రూ.25వేలు, ద్వితీయ స్థానం పొందే విద్యార్థికి రూ.15వేలు తన స్వంతంగా పారితోషికాలు అందజేస్తానని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ముత్తయ్య తమ గురుకుల నిర్వహణకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్థలం సరిపోవడం లేదని, ఇంకా కొంత స్థలాన్ని ఇప్పించాలని విజ్ఞప్తి చేసారు. సందర్శన సందర్భంగా ఆర్సీఓ రాజ్యలక్ష్మి, తహసిల్దార్ స్వేత, ఎంపిడిఓ వీరస్వామి గురుకులంలో అందుబాటులో ఉన్నారు. అనంతరం బ్రాహ్మణపల్లి గ్రామంలోని కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయాన్ని హుసేన్‌నాయక్ సందర్శించారు. ప్రత్యేకాధికారి ఛాంబర్‌లో గురుకులం సిబ్బందితో మాట్లాడారు. నిర్వహణలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో పని చేస్తున్న వర్కర్లు తమకు వేతనాల పెంపు చేయాలని, సెలవులు పెట్టుకునే అవకాశం ఇవ్వాలని, విధినిర్వహణ సమయంలో ప్రమాదాలకు గురైతే ప్రభత్వం నుండి ఆర్థికసాయం అందజేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. గురుకులంలో బయటి వ్యక్తుల ప్రమేయాన్ని ప్రోత్సహించవద్దని, స్వల్పవేతనంతో పని చేస్తున్న సిబ్బందిని టార్గెట్ చేసుకొని వారిని ఇబ్బందులకు గురి చేసే చర్యలకు పాల్పడవద్దని ప్రత్యేకాధికారి సునితను ఆదేశించారు. గురుకుల సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత సమాచారం బయటకు ఎలా ఇస్తారంటూ ప్రశ్నించారు. ప్రత్యేకాధికారి సునిత ఈ సందర్భంగా హుసేన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. గురుకులంలో పనిచేయకుండా ఉన్న వాటర్‌ప్లాంట్ మరమ్మతులు చేపించాలని, కొన్నిచోట్ల ఫ్లోరింగ్ పనులు చేయించాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మీఓ శ్రీదేవి, ఎంఎన్ఓ రవికుమార్ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుడి కుటుంబానికి పరామర్శ....

ఈనెల 14న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని పాతమచ్చర్ల గ్రామానికి చెందిన ఐటిడిఏ సిఆర్‌టి ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్ కుటుంబ సభ్యులను హుసేన్‌నాయక్ పరామర్శించారు. గూడూరు మండల పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఉదయం పాతమచ్చర్ల గ్రామానికి వెళ్లిన ఆయన దేవేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. దేవేందర్ భార్యకు సిఆర్‌టిగా ఉద్యోగం ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేవేందర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, రాంబాబు, మోతీలాల్, రాజు తదితరులు ఉన్నారు.

### సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం ఇప్పించాలి....

మండలంలోని మట్రిమిట్ట శివారులో సంత్ సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తూ బందాలగడ్డతండావాసులు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుసేన్‌నాయక్‌కు వినతిపత్రం అందజేసారు. మట్రిమిట్ట నుండి బందాలగడ్డతండాకు వెళ్లే రహదారి పక్కన ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉందని, ఆ స్థలాన్ని గుడి నిర్మాణానికి అప్పగించాలని విజ్ఞప్తి చేసారు. వినతిపత్రం అందజేసిన వారిలో తండాకు చెందిన బి పున్నంచందర్, వి బావుసింగ్, మాజీ ఎంపిపి వెంకన్న, మాజీ సర్పంచ్ మోతీలల్, రామన్ననాయక్, ధర్మా తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారి ఇలా,పయాణాలు ఎలా

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*





అర్థాంతరంగా పనులు నిలిచిపోయిన జాతీయరహదారి కొన్ని చోట్ల అధ్వాన్నంగా తయాంరైంది. మండలంలోని భూపతిపేట సమీపంలో రహదారి నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో రహదారి అస్తవ్యస్తంగా మారిపోయింది. గుంతలమయంగా ఉన్న రోడ్డు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది. మానుకోట జిల్లా కంబాలపల్లి నుండి గూడూరు మీదుగా వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళవారిపేట వరకు మంజూరైన జాతీయ రహదారి(ఎన్‌హెచ్-365) నిర్మాణ పనులను ఐదేళ్ల క్రితం ప్రారంభించారు. తొలుత వేగంగా కొనసాగిన పనులు క్రమంగా మందకొడిగా సాగుతూ చివరకు పూర్తిగా నిలిచిపోయాయి. ఇందులో ప్రధానంగా మండలంలోని భూపతిపేట, వేపచెట్టుతండా వరకు మధ్యలో ఉన్న జాతీయరహదారి నిర్మాణం పనులు జరగపోవడంతో రోడ్డంతా గుంతలమయంగానే మిగిలిపోయింది. యేడాది క్రితమే ఇక్కడ చేపట్టిన పనులకు బ్రేక్ పడగా ఒక వంతెన నిర్మాణంతో పాటు రోడ్డు నిర్మాణ ప్రక్రియ కూడా నిలిచిపోయింది. హన్మకొండ-భద్రాచలం ప్రధాన రహదారి కావడంతో ఈ రహదారిపై వందలాది వాహనాల రాకపోకలతో నిత్యం రాత్రిపగలు రద్దీగా ఉంటుంది. రెండేళ్లుగా భూపతిపేట సమీపంలోని రోడ్డుతో వాహనదారులు అవస్థలు పడుతుండగా ఇటీవల వర్షాలు కురియడంతో ఈ ఇబ్బంది మరింత పెరిగిందని వాహనదారులు వాపోతున్నారు. దాదాపు ఒక కిలోమీటర్ మేర ఈరోడ్డు అధ్వాన్న పరిస్థితిలో ఉందని, ఎన్‌హెచ్ అధికారులు ఈ దుస్థితిపై ధృష్టి సారించి రోడ్డు బొందలుగా మారిన చోట కనీసం తాత్కాలిక మరమ్మతులనైనా చేపట్టి వాహనదారుల ఇబ్బందులు తొలిగించాలని కోరుతున్నారు. అదేవిధంగా గూడూరు మండల కేంద్రంలో కూడా పూర్తిస్థాయిలో జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని మండలవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం



## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడికి సన్మానం

*కేసముద్రం రూరల్, జూన్ 21, ప్రభాతవార్త*



మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ ఉపాద్యాయుడు చింతకుంట్ల కుమార్ శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాలలో తొటి ఉపాద్యాయులు వారి దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షులు కొమరయ్యగౌడ్, శ్రావణ్‌గౌడ్, రాజేందర్, అనిల్, మాజీ సర్పంచ్ దాసు, సారయ్య, కాశి, ముత్తయ్య, పార్టీ కార్యకర్తలు, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మగుడి వార్షికోత్సవం

*గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త*



గూడూరులోని పాకాలవాగు ఒడ్డున మూడేళ్ళ క్రితం నిర్మించిన గంగమ్మగుడి వార్షికోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గూడూరు, చంద్రూగూడెం ప్రాంతాలకు చెందిన యాదవ కుటుంబాల ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాత్రే యాదవ కుటుంబాలు వేడుక నిర్వహణకు సంబంధించిన సామాగ్రితో నింపిన బుట్టలను అలంకరించి డిజె సౌండ్స్, డోలు వాయిద్యాల మధ్య గుడి వద్దకు ఊరేగింపుగా తరలించారు. ఆరాత్రి అక్కడే నిద్ర చేసి శుక్రవారం ఉదయం నుండి గుడి ప్రాంగణంలో గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలంకరణ చేసి దర్శించుకున్నారు. అనంతరం అక్కడే తయారు చేసిన నైవేద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ వేడుకల్లో యాదవ కుల పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పొంగులేటిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

*గంగారం, జూన్ 21, ప్రభాతవార్త*

రాష్ట్ర రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గంగారం, కొత్తగూడ ఉమ్మడి మండలాల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శుక్రవారం ఆయన అధికార నివాసగృహంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. గంగారం, కొత్తగూడ మండలాల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



# ఎస్సై లైంగిక దాడిని పుట్ట మధు రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటు



**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**

కాళేశ్వరం ఎస్ ఐ భవాని సేన్ లైంగిక దాడిని పుట్ట మధు రాజకీయంగా వాడుకొని మంత్రి శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబుపై అసత్య ఆరోపణలు చేయడం అర్థరహితం అని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకలు ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు,శ్రీను బాబుల మీద చేసినటువంటి ఆరోపణలను నిరూపించాలని, లేదంటే రాజకీయ సన్యాసం స్వీకరించాలని వారు సవాల్ విసిరారు. నేర ఆరోపణలు ఉన్నటువంటి ఎస్సై భవాని సేన్ ని మంథని నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలానికి రెండో ఎస్సై గా తీసుకువచ్చినందుకు పుట్ట మధు ఈ లైంగిక ఘటనకు పూర్తిగా నైతిక బాధ్యత పుట్ట మధు వహించాలన్నారు. పుట్ట మధు ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు మంథని నియోజకవర్గంలో అనేక ఆరాచకాలకు పాల్పడ్డారని తెలిపారు. రామయ్య పల్లెకి చెందిన శీలం రంగయ్య లాకప్ డెత్ అయితే పోలీస్ లకి వత్తాసు పలకడం జరిగిందని, మంథని మధుకర్ హత్య కేసులో ఆధారాలను చెరిపే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గడిచిన 10 సంవత్సరాలలో అధికారం లో ఉండి కమీషన్లకు ఆశపడి నాసిరకంగా వంతెనలు నిర్మిస్తే గాలి వానలకి బ్రిడ్జ్ కూలిపోయే పరిస్థితి మంథని నియోజకవర్గ ప్రజలు కళ్ళారా చూశారన్నారు. మన ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే కనీసం చుక్క నీరు కూడా మన ప్రాంతానికి తీసుకువచ్చే ఆలోచన చేయలేదని, 75% పూర్తి అయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ను పట్టించుకోలేదని అన్నారు. శ్రీధర్ బాబు మంత్రి అయినా నెల గడవక ముందే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. లక్ష కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 3 సంవత్సరాలకే కుంగి పోయిందని, నడి రోడ్డు మీద గట్టు వామన్‌రావు దంపతుల హత్య కేసులో నీ పాత్ర నీ కుటుంబ సభ్యుల పాత్ర ఉందని అనేక పత్రిక కథనాలలో చూశాం అని అన్నారు. 20 లక్షలు తీసుకోని పోలీస్ లకి ట్రాన్స్ఫర్ చేపించారని ఆరోపణలు చేస్తున్నావని, గడిచిన 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉంది కదా మంథని నియోజకవర్గానికి చాలా మంది పోలీస్ అధికారులు వస్తూ ఉన్నారన్నారు. వారి దగ్గర ఎన్ని లక్షలు తీసుకొని ట్రాన్స్ఫర్లు చేపించావని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలలోనే మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని అన్నారు. శ్రీధర్ బాబు చేస్తున్నటువంఇట అభివృద్ధి నీ ఓర్వలేక పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. శ్రీధర్ బాబు,వారి సోదరుడు శ్రీను బాబు రాజకీయంగా ఉన్నారని అంటే, నీ కుటుంబంలో 10 మంది ప్రత్యక్ష రాజకీయాలలో ఉండి మంథని ప్రజలని అనేక ఇబ్బందులకు గురిచేసారని తెలిపారు. అనునిత్యం మంథని ప్రజలని అనేక ఇబ్బందులకు గురిచేసారని తెలిపారు. అనునిత్యం మంథని ప్రజానికానికి అందుబాటులో ఉంటూ ఏ చిన్న సమస్య వచ్చిన ప్రతిక్షణం రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల సమస్యలు తీరుస్తున్నారని అన్నారు. అలాంటి శ్రీనుబాబు మీద అర్థరహితంగా ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ మీద లైంగిక ఆరోపణలు వచ్చిన 24 గంటల్లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించి ఎస్సై నీ విధుల నుండి శాశ్వతంగా తొలగించి విచారణ చేపట్టాలని దేశించారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు మరియు శ్రీనుబాబు మీద అనుచిత వ్యాఖ్యలు, అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, నాయకులు తెప్పేల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, చీర్ల తిరుపతి రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, గద్దల రమేష్, అబ్దుల్ అజీజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**

33కేవి వల్లంకుంట, తాడిచెర్ల లైన్లో ట్రీ కటింగ్ కారణంగా నేడు ఉదయం 8:00 గంటల నుండి 11:00 గంటల వరకు కాటారం సబ్ డివిజన్ పరిధిలో కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామరకుంట సబ్ స్టేషన్లకు మరియు కొయ్యూరు(మలహార్‌రావు) మండలంలోని సబ్ స్టేషన్ లక విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు శుక్రవారం తెలిపారు. కావున సంబంధిత విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## గుడుంబా స్థావరాలపై పోలీస్ ఎక్సైజ్ సంయుక్త దాడులు

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ లింగాచారి, కాటారం సిఐ నాగార్జున రావు, కాటారం ఎక్సైజ్ ఎస్సై కిష్టయ్య, సిబ్బందితో కలిసి కాటారం మండలంలోని కొత్తపల్లి తండాలో గుడుంబా స్థావరాలపై ఆకస్మిక తనిఖీలు చేసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 500 లీటర్ల బెల్లం పానకంతో ఉన్న డ్రంబులు, గుడుంబా తయారు చేసే సామాగ్రిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 10 లీటర్ల గుడుంబా, 10 కేజీల బెల్లం, 5 కేజీల పటికెను స్వాధీనం చేసుకొఇ సీజ్ చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఉల్లాసం

**-కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య**

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**



ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకొని కాటారంలోని ఆదర్శ నగర్ కాలనీలో పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో కాలనీ కీ చెందిన యువకులు అందరు కలిసి యోగ చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ...ప్రపంచ దేశాలకు మన దేశం ఇచ్చిన అతి పెద్ద కానుక యోగ, యోగ ఒత్తిడిని తగ్గించడం ద్వారా శరీరాన్ని సులభతరం చేస్తోంది నిత్యం బిజీ జీవితంలో రాజకీయ నాయకులు, వ్యాపారులు, ఉద్యోగులు అనేక ఒత్తిడిలను ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనివలన అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రతి రోజు ఒక్క గంట సేపు యోగ చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉంటారని, అలాగే బీపి, షుగర్ అనేక అనారోగ్య సమస్యలు యోగ ద్వారా దూరం అవుతాయని ఈ సందర్భంగా ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో గంట రాజబాబు, గడ్డం కొమురయ్య, ఆత్మకూరి కుమార్, శశి కుమార్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, శ్యామ్, నవీన్, నందు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటా సర్వే త్వరలో పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**గణపురం, జూన్ 21, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ ఇంటింటా సర్వే త్వరలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిదిలోని ఇరిగేషన్ కాలనీలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 11472 ఇళ్ళు సర్వే చేయాల్సి ఉందని, ఇప్పటివరకు 9012 ఇళ్ళు సర్వే ప్రక్రియ నిష్పక్షపాతంగా, పకడ్బందీగా పూర్తి చేసి మిషన్ భగీరథ పోర్టల్ లో ఆదివారం వరకు అప్లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్, పంచాయతి కార్యదర్శి విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

## తనువు మనసు ఆత్మను ఏకం చేసే ఒక సాధనమే యోగ

**బీజేపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్**

**మహాముత్తారం, జూన్ 21, ప్రభాతవార్త**



అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామంలో యువకులు, గ్రామస్థులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ... రోజులో భాగంగా యోగాను చేర్చుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అన్నారు. అనేక వ్యాధుల నుండి యోగాతో సాధించవచ్చని అన్నారు. కావున మన యొక్క సంపద అయినా యోగాను ప్రతి ఒక్కరు చేస్తూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**-తాహసిల్దార్ ఖాజా మొహియుద్దీన్**

**చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త**



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని తాహసిల్దార్ ఏండి ఖాజా మొహియుద్దీన్ అన్నారు. మండలంలోని జడల్‌పేట హైస్కూల్లో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా విద్యార్తులచే ఆసనాలను వేయించారు. ముఖ్యఅతిధిగా తహసిల్దార్ హాజరై మాట్లాడారూ. విద్యార్థి దశ నుండి యోగాతో పాటు వ్యాయామం అలవర్చుకోవాలని కోరారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వాసంతి, ఫిజికల్ డైరెక్టర్ లింగయ్య, ఉపాధ్యాయులు మధు, లక్ష్మి, పావని, లావణ్య, శరత్ బాబు, లింగయ్య, రజిత, హరిత, పంచాయతీ కార్యదర్శి మానస, విద్యార్థులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండడల కేంద్రంలోని హైస్కూల్లో ఆర్ఎస్ఎస్ బాధ్యుడు బుర్ర సదయ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులచే సూర్య సమస్కారం లాంటి ఆసనాలు, ప్రాణాయామం చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-బీజేపి మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి**

**కాటారం, జూన్ 21, ప్రభాతవార్త**

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని బిజెపి కాటారం మండలం అధ్యక్షులు బండం మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగ దినోత్సవంను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని గిరిజన బాలుర పాఠశాల, కళాశాలలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా బండం మల్లారెడ్డి మాట్లాడుతూ...ప్రతిరోజు యోగాసనాలు వేయడం ద్వారా ధీర్ఘ కాలిక వ్యాధుల నుండి ఉపషమనం లభిస్తుందని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. సునీల్, శ్రీశైలం, కొండ శ్రీరామ్, రాజేష్, గంట మహేష్, పాఠశాల, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య రక్షణ: కలెక్టర్ ప్రావీణ్య



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ/సుబేదారి:

యోగాతో శారీరక మానసిక ఆరోగ్య రక్షణకు, ఒత్తిడి నివారణకు యోగా చాలా ఉపయోగపడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు నాగరాజు, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారధాదేవి, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, ఆయుష్‌రెడ్డి, రవినాయక్, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగాను రోజువారి జీవన విధానంలో భాగంగా చేసుకోవాలని, రోజు క్రమం తప్పకుండా యోగా చేస్తే రోగాలు రావని ఉన్న రోగాలు నయం అవుతాయని తెలిపారు. యోగా విశిష్టతను ప్రపంచ దేశాలు గుర్తించాయని అన్నారు. రోజు పది నిమిషాలు ధ్యానం చేస్తే రోజంతా మానసికంగా శారీరకంగా హుషారుగా ఉంటారని ఇది పిల్లలకే కాదు పెద్దలకు కూడా చాలా ముఖ్యమని అన్నారు. యోగాలో భాగంగా ప్రాణాయామం, ధ్యానం రోజు చేయాలని అన్నారు. యోగ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ యోగ ప్రాముఖ్యత,ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఈ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచ స్థాయిలో యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, దీనిని జీవన శైలిలో భాగం చేసుకునేలా ప్రజలను ప్రేరేపించడం దీని ప్రధాన లక్ష్యం. యోగా దినోత్సవం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి అపోహలను తొలగిస్తారు. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శరీరాన్ని అనే వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంతో పాటు మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్ర మానేజ్మెంట్ సభ్యులు ఈ.వి.శ్రీనివాసరావు, జిల్లా అధికారులు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఉన్న యశస్విని రెడ్డికి మనదేశ పటంపైన కూడా అవగాహన లేకపోడం దురదృష్టకరం

### -బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఒక శాసనసభ్యురాలిగా ఉన్న యహస్వినిరెడ్డికి మన దేశ పటంపైన కూడా అవగాహన లేకపోవడం దురదృష్టకరమని బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. రాహుల్‌గాంధ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే ఎక్స్‌లో పోస్టు చేసిన పోస్టర్‌లో కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లో చూపెట్టడం దుర్మార్గమన్నారు. అమెరికా నుండి వచ్చిన కదా అని అమెరికా వాళ్లు చూపించే పటాన్ని వాడితే ఇలానే ఉంటది. మన దేశం సూచించే పటాన్ని మాత్రమే వాడాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని యశస్వినీ రెడ్డికి సోషల్ స్టడీస్‌లో స్పెషల్ కోచింగ్ ఇప్పిస్తే బాగుంటుందని లేకపోతే ఈమె ఇలానే చేస్తూ పోతుంటే కాశ్మీర్‌ను పాకిస్థాన్‌లో చెప్పటడమే కాంగ్రెస్ విధానం అని ప్రజలు భావించాల్సి ఉంటదన్నారు. రాజకీయాల్లో ఉన్న వారికి కేవలం డబ్బులు ఉంటే సరిపోదు. దేశం పట్ల ఒక బాధ్యత, నడవడికలో పరిణతి కూడా ఉండాలన్నారు. ఒక యువతిగా చిన్న వయసులో శాసనసభ్యురాలిగా ఎన్నికైనందుకు అందరు సంతోషపడ్డారు. యువతకు ఆదర్శంగా ఉంటుందని ఆశించారు. కానీ గత కొద్ది కాలంగా ఈమె అవగాహనారాహిత్యం చూసి అందరు తలలు పట్టుకుంటున్నారన్నారు. జరిగిన తప్పుకు క్షమాపణ చెప్పి మరోసారి ఇలా జగరకుంగా జాగ్రత్తపడాల్సిందిగా యశస్వినికి విజ్ఞప్తి చేశారు.

## వ్యాసరచన పోటీల్లో ఆర్టీసి ఉద్యోగుల పిల్లలకు బహుమతులు

ప్రభాతవార్త- బాలసముద్రం:

టీజీఎస్ఆర్‌టిసి వరంగల్-2 డిపోలో ఆర్టీసి ఉద్యోగుల పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఆర్టీసి ఎండి సజ్జనర్ ఆదేశాల మేరకు వరంగల్-2 డిపో మేనేజర్ జి సురేష్ విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యతను సాధించి ముందుకు సాగాలని ఆయన విద్యార్థులను ఉత్తేజపరిచారు. అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) జ్యోత్స్న, అసిస్టెంట్ మేనేజం్(మెకానికల్) అమల, డిపోలోని సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ సిద్ధాంతకర్త డా.కొత్తపల్లి జయశంకర్‌సార్‌కి ఘన నివాళి

### -వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ/బాలసముద్రం:



పట్టణంలోని ఏకశీల పార్కు వద్ద తెలంగాణ సిద్ధాంతకర్త డాక్టర్ కొత్తపెల్లి జయశంకర్‌సార్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్మరించుకుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికాన మహానుభావుడు జయశంకర్ అని సీఎం కొనియాడారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితమపించారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, లీగల్ సెల్ ఛైర్మన్ తోట వెంకటరాజ్‌కుమార్, బ్లాక్ కాంగ్రెష్ అధ్యక్షుడు బంక సంపత్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, మాధవిరెడ్డి, చీకటి ఆనంద్, నలుబోల సతీష్, డివిజన్ అధ్యక్షులు వల్లపు రమేష్, పాలడుగుల అంజనేయులు, అన్వేశ్వరపు సురేందర్, గుంటి స్వప్న, సింగారపు రవి ప్రసాద్, తాళ్లపల్లి మేరి, కొడెపాక గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....**

**ప్రొఫేసర్ జయశంకర్‌సార్ చూపిన బాటలో పయనిద్దాం: మాజీ చీఫ్‌విప్ దాస్యం...**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫేసర్ జయశంకర్‌సార్ చూపిన బాటలో పయని ద్దామని మాజీ చీఫ్విఇప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండజిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం వర్ధంతి కార్యక్రమం సందర్భంగా ఏకశీల పార్కు వద్దగల జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఉద్యమంలో పది మంది నుంచి కోట్లాది మందిని స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కార్యోన్ముఖులను చేసిన మహనీయుడు, నీల్లు నిధులు నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారథి, బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 13వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన పిన్నింటి

పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఎమార్పిఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య తండ్రి జిల్లా రాములు, దేవిలాల్‌తండాకు చెందిన గుగుగోతు ఈర్య అనారోగ్యంతో మృతిచెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు వారి కుటుంబాలను సందర్శించి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అద్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షులు కందికట్ల అనిల్, ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్‌రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ పిన్సింటి సునీల్‌రావు, మాజీ ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, వర్ధినేని సతీష్‌రావు, కంటెం సుధాకర్, చిన్నపెల్లి నిరంజన్, జంగా మల్లేశం, శంకర్, భాస్కర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ వల్ల మానసిక శారీరక రుగ్మతలను నిర్మూలించవచ్చు

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తులు

ప్రభాతవార్త- సుబేదారి:




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో, జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ యోగా యొక్క ప్రయోజనాలను తెలుసుకునే ముందు, యోగా అంటే ఏమిటో అర్థం చేసుకోవడం చాలా అవసరం అని వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు తెలిపారు. యోగా వలన ఆరోగ్యకరమైన శరీరంలో ఆరోగ్యకరమైన మనస్సును లక్ష్యంగా చేసుకునే జీవన విధానం అని తెలిపారు. మనిషి యొక్క భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక సమతుల్యతను అభివృద్ధి చేయడంలో యోగా సహాయపడుతుందని పేర్కొన్నారు. నిత్యం యోగా వలన శారీరక, మానసిక రుగ్మతలను పారద్రోలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీ.జీవన్‌గౌడ్, హనుమకొండ బార్ అసోసియేషన్, ప్రెసిడెంట్ ఎం.రమేష్‌బాబు పాల్గొన్నారు. యోగా మస్టర్ జితేందర్‌రావు, వివిధ ఆసనాలను సమిష్టిగా ప్రదర్శింపజేసి వివిధ ఆసనాల ప్రయోజనాలను వివరించారు.



# ఆయూష్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**యోగాతో ప్రశాంతత ఏర్పడుతుంది**

**మోడీ ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపచేశారు**

**బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**



**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ యోగా కార్యక్రమానికి ములుగు భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యోగా అనేది ఒక సనాతన భారత దేశానికి విశ్వ వ్యాప్తంగా దాదాపు 192 దేశాల్లో యోగా దినోత్సవం జరువుకుంటున్నారని అన్నారు. అంతర్జాతీయ దినోత్సవం జరుపుకొనుటలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషి అధికంగా ఉందని ఆయన తెలిపారు. ఈ రోజుల్లో యోగా అనేది సామాన్యుడి జీవితంలో ఒక భాగమని, సంస్కృతి సాంప్రదాయాలు తెలియని దేశాలు అనేకం ఉన్నాయని అన్నారు. ప్రపంచ దేశాలు మనతో అనుసంధానమై భారత దేశం ప్రత్యేకంగా, నిలవడం నరేంద్రమోడీ కృషి అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు నిత్యం యోగా చేయాలని, యోగాతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని బలరాం వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్ లాల్, రాష్ట్ర ఎస్టీమోర్చ ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, బిజెపి ములుగు మండల అధ్యక్షులు గాదం కుమార్, నాయకులు జినుకల కృష్టాకర్ రావు, రాయంచు నాగరాజు, రవి రెడ్డి, కొమురవెల్లి సతీష్, ఏరువా పాపిరెడ్డి, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ములుగు టౌన్ ప్రసిడెంట్ జన్మదిన వేడుకలు

**పార్టీ బలోపేతానికి పాటుపడుతన్న బిక్షపతి**

**నిండు నూరేళ్ల ప్రజా సేవ లోనే ఉండాలి**

**కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్**

**జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్**

**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :**

కాంగ్రేస్ పార్టీ బలోపేతానికి ములుగు టౌన్ ప్రసిడెంట్ చింతనిప్పుల బిక్షనతి కృషి చేస్తున్నాడని కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రేస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ లు అన్నారు. బిక్షపతి జన్మదిన వేడుకలను హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి సీతక్క క్యాంపు ఆఫీసులో పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో మంచి తనానికి మారుపేరుగా ఉండి, మంత్రి సీతక్క ఆదేశాలను పాటిస్తూ, జిల్లా నాయకులు పైడాకుల అశోక్, బీసీ సెల్ జిల్లా నాయకుడు వంగరవి యాదవ్‌ల అయిన మా మాటను తీసివేయకుండా ఎంతో క్రమ శిక్షణ కలిగిన నాయకుడని వారు తెలిపారు.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల ముందు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసిందని వారు పేర్కొన్నారు. వీలైనంత త్వరంలో రైతుల రుణమాఫీ చేసేందుకు మంత్రి సీతక్క నేతృత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రణాళిక తయారు చేస్తున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ములుగు నియోజకవర్గం, ములుగు జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని, ములుగు జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో మంత్రి సీతక్క సుమారు 52 ప్రైవేటు కంపెనీలతో ములుగు లో మెగా జాబ్ మేళా పెట్టి ఉపాధి కల్పించేందుకు పాటుపడుతుందని పైడాకుల అశోక్, వంగ రవి యాదవ్ లు పేర్కొన్నారు.

# విద్యాజ్యోతి పథకం ఎస్సీఎస్టీ విద్యార్థులకు అమలు చేయాలి

**ఎన్నికల హామీలను మరిచిన ప్రభుత్వం**

**10వ తరగతి పాస్ అయితే రూ. 10 వేలు**

**గ్రాడ్యుయేట్ పూర్తయితే రూ. 25 వేలు నగదు**

**పోస్ గ్రాడ్యుయేట్ పూర్తయితే రూ. 1 లక్ష**

**పీహెచ్‌డి పూర్తి చేసిన వారికి రూ. 5 లక్షలు**

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు జంపన్న**



**ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు కాంగ్రేస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువు కోవడానికి విద్యాజ్యోతి పథకం పేరుతో ప్రభుత్వం పదో తరగతి పాసైతే రూ. 10 వేలు నగదు, గ్రాడ్యుయేషన్ పూర్తయితే రూ. 25 వేలు నగదు, పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తయితే రూ. 1 లక్షా, పీహెచ్‌డి పూర్తి చేస్తే రూ. 5 లక్షలు నగదు బహుమానం ఇస్తామని నమ్మించి మా ఎస్సీ ఎస్టీ విద్యార్థుల, ప్రజల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చి మాకిచ్చిన హామీలను గాలికి వదిలేసిన ప్రభుత్వం అని జంపన్న నాయక్ తెలిపారు. మీరిచ్చిన హామీలను మీరు మర్చిపోయి ఉంటారు కానీ అధికారం ఇచ్చిన ప్రజలు అన్ని గుర్తుపెట్టుకుని ఉన్నారని ఆయన వివరించారు. విద్యాజ్యోతి పథకంలో హామీని వెంటనే నెరవేర్చకపోతే గ్రామాలలో తండాలలో గూడేలలో, మండలాలలో అధికార పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని జంపన్న నాయక్ హెచ్చరించారు. అదే విధంగా విద్యాజ్యోతిల పథకాన్ని వెంటనే అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఎస్సీ ఎస్టీ విద్యార్థులతో కలిసి రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటిన ఇంకా హామీని నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కనీసం విద్యాజ్యోతి పథకం మీద ప్రభుత్వం కార్యాచరణ చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని భూక్య జంపన్న హెచ్చరించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**కేసముద్రం, జూన్ 21, ప్రభాతవార్త**

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని కేసముద్రం శ్రీవివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆ పాఠశాల విద్యార్థులతో యోగా చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వల్ల దీర్ఘకాలిక రోగాలకు కూడా దూరంగా ఉండొచ్చన్నారు. శ్వాస వ్యాయామాలతో ఒత్తిడిని, ఆందోళనను తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాకర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

**గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త**

గూడూరుకు చెందిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈమేరకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం వాకింగ్ చేసే వమైదానంలోనే శుక్రవారం వాకింగ్ ప్రక్రియ తర్వాత యోగాసనాలు వేసి యోగా ప్రాధాన్యత గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్య పరిరిక్షణకు యోగా చేయాలని, దీని వలన శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఓంకారంతో మొదలు పెట్టి పలు యోగాసనాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలునాయక్, గోపినాథ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.






# అమరావతి పాఠశాలలో యోగా దినోత్సవం

**యోగాతో మానసిక ఒత్తిడి దూరమవుతుంది**

**అమరావతి స్కూల్ హెచ్.ఎం వీరగాని రాజయ్య**



**వెంకటాపూర్, జూన్ 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని అమరావతి పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగా శిక్షకులుగా ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య వ్యవహరించి ఆసనాలు వేసి విద్యార్థినీ విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ ప్రతి రోజు 30 నుండి 40 నిమిషాలు యోగా ప్రాక్టీస్ చేయాలని అన్నారు. యోగా చేయడంతో అన్ని రోగాలు దూరమవుతాయని ఆయన వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని యోగా శిక్షకులు వీరగాని రాజయ్య దాని ప్రయోజనాలు విద్యార్థులకు వివరించారు.

# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం

**లక్ష్మీదేవిపేట పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్**



**వెంకటాపూర్, జూన్ 21, ప్రభాతవార్త :**

యోగా సాధనతో ప్రజలు మానసిక శారీరక ఆరోగ్యంతో ఉండవచ్చునని లక్ష్మీదేవిపేట పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్ అన్నారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధి హూలీలతో అమృత్ సర్వర్, కోయకుంట వద్ద యోగ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురించి పంచాయతీ కార్యదర్శి దుర్గ ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్ కూలీలకు వివరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాయామం అనంతరం యోగాను ప్రతిరోజు 30 నుండి 40 నిమిషాలు సాధన చేయాలని తెలిపారు. నిత్యం యోగా సాధన చేస్తే సంపూర్ణ శక్తివంతులవుతారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు చిర్ర గణేష్, మునిగాల రామకృష్ణ, ముడిగె బంగారి, గుర్రం సమ్మయ్య, గోగు రాజయ్య, కేతిరి రాజమ్మ, బీనవేని నరేష్, కనుకుంట్ల నాగయ్య, జాడి సొడలి, కందికొండ కిష్టయ్య, మల్లయ్య, శ్రీమంతుల తిరుపతి, రెడ్డి లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిఓపై చర్యలు తీసుకోవాలి

**కేసముద్రం, జూన్ 21, ప్రభాతవార్త**

గ్రామపంచాయతి ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడి పట్ల దురుసుగా వ్యవహరించిన మండల పంచాయతి అధికారి (ఎంపిఓ)పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు డిమాండ్ చేసారు.

పంచాయతి కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపు కొరకు విన్నవించుకోవడానికి మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లిన ఉద్యోగుల సంఘం నాయకుడు మంగీలాల్‌ను ఎంపిఓ దుర్భాషలాడి కించపరిచాడని, బయటకు వెళ్లగొట్టాడని ఆరోపించాడు. దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఎంపిఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేనితీరుకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో యోగా డే



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 ప్రభాతవార్త :**
యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అంతర్జీతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మధుశ్రీ తెలుపుతూ విద్యార్తులకు వారి పరీక్షల సమయంలో ఒత్తిడిని తొలగించడానికి యోగా సాధన నిరంతరం చేయాలని చెప్పారు. ఈకార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లు యోగా గురువులు శ్రీ సంజీవ్ అనిత, భవాని పాల్గొని వివిధ యోగా అభ్యాసాల ద్వారా మార్గనిర్దేశం చేశారు. యోగాను రోజువారీ జీవితంలో చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం యోగాసనాలు, ప్రాణాయామం చేయించారు. శారీరక మాసినక శ్రేయస్సును కాపాడుకోవడంలో విలువైన జ్ఞానాన్ని ఆచరణాత్మక చిట్కాలను అందించారు. ఈ వేడుకకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత అధ్యక్షత వహించి ఆరోగ్యకరమైన జీవన శైలిని పెంపొందించడంలో మొత్తం ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ప్రతీ ఒక్కరిని వారి దినచర్యలలో ఒక క్రమమైన భాగంగా చేసుకోవాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, డాక్టర్ లలితకుమారి, డాక్టర్ జోష్న, అన్నపూర్ణ, డాక్టర్ సుజాత, రజిత, డాక్టర్ గుగులోతు కవిత, డాక్టర్ జి.కవిత, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్నాగరాజు, నాన్‌టీచింగ్ స్టాఫ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన విధానం యోగా



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 ప్రభాతవార్త :**
ప్రజల జీవన విధానం యోగా అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం, విశ్వవిద్యాలయ యోగా సెంటర్ సంయుక్త నిర్వహణలో జాతీయ సేవాపథకం విశ్వవిద్యాలయ సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు ప్రాంగణంలోని బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన యోగ ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బోధన బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. నిత్య జీవితంలో యోగా ముఖ్య భూమిక వహిస్తుందన్నారు. కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, దూరవిద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, స్పోర్ట్స్ బోర్డ్‌కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, యోగా సెంటర్ సంచాలకులు ఆచార్య ఎస్.జ్యోతి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్యఎన్.ప్రసాద్, వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.రణదీర్‌రెడ్డి, నెహ్రూ యువకేంద్ర అధికారి సిహెచ్.అన్వేష్, భండారి అష్టాంగ యోగ సేవాసమితి నిర్వాహకులు భండారి మొగిలయ్య, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు దేసిని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## విస్డం పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం




**పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని విస్డం ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్నిఘనంగా నిర్వహించాఉ. పాఠశాల చిన్నారులచే యోగసనాలు సూర్యనమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్ మాట్లాడుతూ మన భారతదేశం యోగాను ప్రపంచానికి వరంగా అందించిందని అన్నారు. శారీరకంగా, మానసికంగా ఒత్తిడి తగ్గించడానికి యోగా ఉపయోగపడుతుందని తెలియజేశారు. వేల సంవత్సరాలుగా యోగా ఆసనాలు ధ్యానం ప్రాణామాయం భారతదేశంలో ప్రాచుర్యం చెందాయని యోగ ద్వారా మనకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతున్నదని క్రమం తప్పకుండా రోజు యోగాభ్యాసం చేయడం వల్ల శారీరకంగాఆ మానసికంగా దృఢంగా తయారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్; ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ఏనుగల్లు ఉన్నత పాఠశాలలో....**
ఏనుగల్లు గ్రామంలో యోగా దినోత్సవం సందర్భంగా బయోడైవర్సిటీ జీవవైవిధ్య యాజమాన్య కమిటీ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని లక్ష్మీ ఆధ్వర్యంలో హైస్కూల్లో యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో బయోడైవర్సిటీ కమిటీ సభ్యులు, హైస్కూల్ స్టాఫన హెచ్ఎం లింగారెడ్డి, టీచర్స్ రాములు సార్ రజిత, టీచర్స్, పిల్లలు పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఏవో ప్రశాంత్, ఎంపిటిసి కోల మల్లయ్య, ఆధ్వర్యంలో అమృత్‌సర్ ఓవర్ నల్లకుంట వద్ద యోగ ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి యాకుబ్, ఉపాధిహామి ఈసీ సతీష్‌రావు, నర్సింగ్, తుర్రి కుమార్, గాలి రవి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దివ్యాంగులు, వయోవృద్ధులు స్పెషల్ గ్రీవెన్స్‌ను వినియోగించుకోవాలి

**పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం వరంగల్‌జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్ధులు స్పెషల్ గ్రీవెన్స్‌ను ప్రతి నెల నాల్గవ శనివారం సద్వినియోగం చేసుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి జె.హైమావతి అన్నారు. వరంగల్ జిలా కలెక్టర్ సమావేశ మందిరంలో నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత



**పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త**
వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామానికి చెందిన గడ్డం కుమారస్వామి ఐక్యూ మొబైల్ తేది 27-04-2024 పర్వతగిరిలో తన ఫోను పోగొట్టుకోవడం జరిగిందని పర్వతగిరి పోలీసులు వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ని కనిపెట్టి గడ్డం కుమారస్వామికి అందజేశారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## పీజీ కళాశాలలో స్వచ్ఛభారత్ ప్రోగ్రాం



**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 21 ప్రభాతవార్త :**
సుబేదారి యూనివర్శిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్రోగ్రాం కింద క్యాంపస్‌లో కాలేజ్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించి చెత్తను సేకరించి బయటవేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో మాట్లాడుతూ నేటి యువత శారీరక శ్రమకు చాలా దూరంగా ఉంటున్నారని, దానివల్ల యువత అనారోగ్యం త్వరగా దెబ్బతింటుందని, సమాజంలో అనేక రుగ్మతలకు కారణం అవుతుందని, అందుకే ఎన్ఎస్ఎస్ క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు కాలేజీ క్యాంపస్ ఆహ్లాదకరంగా ఉండడానికి విద్యార్థులకు అవసరమైన శారీరక శ్రమ దీనివల్ల లభిస్తుందని, అందుకే ప్రభుత్వం స్వచ్ఛ భారత్ అనే సామాజిక సేవా కార్యక్రమాన్ని గొప్పగా యూనివర్శిటీలలో అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నిరంజన్, అసిస్టెంట్ ప్రొ.డాక్టర్ రవీందర్, డా.రాజు, డా.రమాదేవి, డా.వీరేందర్,డా.దేవోజీనాయక్, డా.భాగ్యమ్మ, డా.సరిత, డా.కిరణ్, డా.లక్ష్మీనారాయణ, రాజేంద్రప్రసాద్, డా.శంకర్, డా.వినోద, రజని, సరిత, విజయ్, నరేందర్ పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



**పర్వతగిరి, జూన్ 21, ప్రభాతవార్త**
మండల కేంద్రంలో ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రమాదలు జరుగుతున్నాయని ఎస్ఐ పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడంతో ప్రమాదాల బారిన పడితే కుటుంబానికి తీరని నష్టం జరుగుతుందని వాహనదారులకు సూచించారు. పత్రాలు లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో కానిస్టేబుల్ నరేష్ తదితరులు ఉన్నారు.

## దేశాన్ని యోగా గురువు మార్చిన మోది


**–డాక్టర్ పాగడాల కాళీప్రసాద్‌రావు**

**పరకాల, జూన్ 21, ప్రభాతవార్త**
భారత దేశాన్ని యోగా గురువు మార్చిన ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పాగడాల కాళీప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రబ్తువ జూనియర్ కళాశాల మైదానంలో ప్రముఖ యోగా గురువు కోలుగూరి రాజేశ్వరావు ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, యోగ సాధకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు మాట్లాడుతూ భారతదేశాన్ని యోగా గురువుగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని మోదికే దక్కుతుందని అన్నారు. సెప్టెంబర్ 14,2014న జరిగిన సమావేశంలో యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని మోధి ప్రస్థావించారన్నారు. అదే సంవత్సరం డిసెంబర్ 11, 2014న ప్రధానమంత్రి మోధి ప్రతిపాధనను ఐక్య రాజ్యసమితి అసెంబ్లీ ఆమోదించడంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడానికి జూన్ 21ని ఎంచుకోగా ఈ ప్రతిపాధనకు 177 దేశాలు మద్దతు తెలిపాయని, అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. యోగాఆసనాలు చేస్తే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని అంతేకాకుండా మానసిక ప్రశాంతత, మనస్సు చురుకుగా ఉంటుందని అన్నారు. ప్రస్తుతం ప్రజలందరూ ఎక్కువగా జిమ్‌ల కంటే యోగాసనాలపైనే శ్రద్ద చూపిస్తున్నారని అన్నారు. ప్రజలందికీ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ నాగబండి విద్యాసాగర్, డాక్టర్ శ్రీనివాసచారి, డాక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

**–ప్రభుత్వ జూనియర్ కళాశాలలో....**



ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎఫ్ ఆద్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ యోగా అనేది ఒత్తిడిని దూరం చేసి మానసిక ఆనందాన్ని, శరీరాన్ని దృఢంగా మార్చే దివ్య ఔషధమే యోగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సర్దార్ అధ్యాపకులు అరుణశ్రీ, రమాదేవి, వెంకట్‌రెడ్డి, రవీంద్‌రెడ్డి, వీర్య, రవీందర్, రాజు, జగన్నాయాక్, భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులపై ఉన్న దృష్టి క్రీడలపై ఏది?

పరకాల- ప్రభాతవార్త:

పరకాల డివిజన్‌లోని పలు ప్రైవేటు పాటశాలలు క్రీడల పట్ల ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నాయి. ఫీజులపై ఉన్న దృష్టి క్రీడల పట్ల చూపడం లేదు. శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఉపయుకతంగా ఉండే క్రీడలను విద్యార్థులకు నేర్పించేందుకు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవమరిస్తున్నాయి. డివిజన్ పరిధిలో ఉన్న 50 శాతం పాఠశాలల్లో క్రీడల పట్ల శ్రద్ధ చూపడం లేదు. విద్యార్థుల్లో ఆడుకోవాలని తపన ఉన్నప్పటికి బ్యాగుల నిండా పుస్తకాలే తప్పా ఈ పాఠశాలల్లో క్రీడల పట్ల పట్టింపు లేదని చెప్పవచ్చు. విద్యా సంవత్సరం ఆరంభంలో ఆకాశన్నంటే విధంగా ప్రచార ఆర్భాటాలను చేసే పాఠశాలలు క్రీడలపై సీతకన్ను వేయడం విచారకరం. ప్రచార హంగామాలతో విద్యార్థులను, వారి తల్లి దండ్రులను ఆకర్షించేందుకు నానా రకాలుగా తంటాలు పడే ఆయా పాఠశాలల యజమాన్యాలు క్రీడల సౌకర్యాలను గుర్తిం అంతగా ప్రచారం చేయవు. తమ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఉత్తమ శిక్షన, క్రమశిక్షణఖు మారు పేరు అని ఫోన్ రికార్డులు, కరపత్రాలు, వాల్ పోస్టర్ల ద్వారా ప్రచారం చేసే పాఠశాలలు ప్రకటనలలో మాత్రం క్రీడల ఊసే ఎత్తక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పిల్లలను చేర్పించే తల్లిదండ్రులకు కూడా క్రీడల ప్రోత్సాహానికి ఆ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఎంతసేపు డోనేషన్లు, పుస్తకాలు, హోంవర్కులు గోలే తప్ప ఆపాటవాలలకు ఆటస్థలం ఉన్నదా, వ్యాయామ ఉపాధ్యా యులు ఉన్నారా, అవి ఏమి గమనించకుండా చూసిచూనట్లు ఉండి పోతున్నాయి. వేలాది రూపాయలు డోనేషన్ల రూపంలో దండుకుంటున్న పాఠ శాలలు పిల్లలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించని పాఠశాలలు ఎన్నో ఉన్నాయి. సాదారణంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు ఇవ్వా లంటే క్రీడా స్థలాలను కూడా పర్యవేక్షించిన తరువాతే అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధం గానే అనుమతులు ఉంటున్నాయి. ఈ పాఠశాలలు నిబంధ నలకు నీళ్లు వదిలేస్తున్నాయి.

**- మానసిక ఉల్లాసానికి క్రీడలు...**

రోజంతా చదువులతో వినిగివేసారిన విద్యార్థులకు క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయి. ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పాఠశాలల్లో వివిధ సబ్జెక్టుల అంశాల్లో తరగతులు వింటూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో మినహా ఇతర సమ యమంతా బెంచీలకు అతుక్కుపోయి విద్యాభ్యాసం వైపే దృష్టి మళ్లిం చాల్సి ఉంటుంది. ఇలా పాటశాలల్లోనే తీవ్ర ఒత్తిడికి లోనవుతూ ఇంటికి వెళ్లిన విద్యార్థులకు ట్యూషన్లు గుదిబండలా కనిపిస్తాయి. ఈ తరుణంలో విద్యార్థులు మానసికంగా నలిగిపోతుంటారు. నిరంతరం విద్యాభాసంపైనే గడిపే కన్నా రెండు, మూడు గంటలు క్రీడల పట్ల మనసు మళ్లిస్తే ఉల్లా సంతో పాటు శరీర దాఢ్యం కూడా పిల్లల్లో కలుగుతుంది. పాఠశాలల్లో ఉన్నంత సేపు విద్యార్థులను చదివించడం వరకే మా వంతు అన్నట్లుగా ప్రవర్తి స్తున్నారు. పాఠశాల స్థాయి నుంచి శిక్షకుడి పర్యవేక్షణలో నేర్చుకున్న క్రీడలకు ఎదిగిన వయస్సులో నేర్చుకునే క్రీడలకు వ్యత్యాసం చాటా ఉంటుంది. తల్లిదండ్రులు కూడా పాఠశాలల్లో పిల్లలను చేర్పించే ముందు క్రీడల గురించి కూడా ప్రశ్నిస్తే బాగుంటుంది. పాఠశాలలు విద్యాభ్యాసానికి మాత్రమే కాదని, క్రీడాభ్యాసానికి కూడా దోహద పడాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుకోవాలి. క్రీడలను ప్రోత్సహించని ప్రైవేటు పాఠశాలల యజ మాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సరిపడ బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

పరకాల- ప్రభాతవార్త:



ప్రజల అవసరాలకు అనుగుణంగా ఆర్టీసి బస్సులను నడపలేకపోతుంది. ఓ వైపు ప్రయాణికుల సంఖ్య పెరుగుతుంటే మరోవైపు ఆర్టీసి బస్సుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. దీంతో సకాలంలో బస్సులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ముఖ్యంగా పట్టణాలకు సైతం అదే పరిస్థితి ఏర్పడింది. పరకాల నుంచి సిద్దిపేట ఇటు హన్మకొండకు వివిధ పనుల నిమిత్తం రోజు వందల మంది ప్రజలు, విద్యార్థి విద్యార్థులు సైతం వెళు తుంటారు. కానీ ప్రయాణికులను చేరవేసేందుకు బస్సుల సంఖ్య తక్కు వగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఈ తాకిడి మరింత పెరిగింది

**-ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, ఉద్యోగులు....**

పరకాల డివిజన్‌లోని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యా రత్తులు, కూలీలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అవసరాల రీత్యా ప్రయాణాలు చేస్తున్న ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. బస్సులు సమయానికి లేకపోవడం, తక్కువగానే ఉండడంతో వారంతా ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో వెళ్లడం తప్పడం లేదు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల ప్రయాణికులు మాత్రం బస్టాండ్లలో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ఉదయం సాయంత్రం వేళల్లో ఆర్టీసి అధికారులు సమయాను కూలంగా బస్సులు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు బస్సులు నడుపాలని ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. నిత్యం ఈ అవస్థలు పడుతున్నా... అటు అధికారులు, ఇటు ప్రజాప్రతి నిధులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## ప్రశాంతతకు 30 నిమిషాలు యోగా చేయాలి

## ములుగు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అప్పయ్య

ములుగు, జూన్ 21, ప్రభాతవార్త :

యోగాతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య అన్నారు. కుటుంబ ఆరోగ్య శాఖ కమీషనర్ ఆదేశం మేరకు ఆయూష్ విభాగంతో కలిసి ములుగు జిల్లా ఆరోగ్య శాఖ ప్రపంచ పదవ యోగ దినోత్సవం ఫారెస్టు సెమినార్ హాల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. అప్పయ్య మాట్లాడుతూ యోగా దినోత్సవాన్ని 2014 డిసెంబర్ 11న డబ్ల్యూహెచ్ఓ దీనిని 130 దేశాలకు గాను 69 దేశాలు సపోర్టు చేస్తూ తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. తదనంతరం 2015 జూన్ 21న మొట్ట మొదటిసారిగా ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగిందని అన్నారు. రోజుకు 30 నిమిషాలు యోగా చేయడం వలన మధుమేహం, వ్యాధి, రక్తపోటు లను అదుపులో ఉంచుకోవచ్చునని తద్వారా శరీరం యొక్క వ్యాధి నిరోధక శక్తి పెరిగి తరచుగా వచ్చే జలుబు, దగ్గు, తుమ్ములు, జ్వరం లాంటి రుగ్మతలు రావని డా. అప్పయ్య తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వా హకులు డా. సారంగపాణి, యోగా శిక్షకులు కొత్తపల్లి పోషన్నను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ తరపున సతీష్, పుర ప్రము ఖులైన బలరాం మరియు వైద్యులు డా. పవన్, డా. మధులు పాల్గొన్నారు.



# యోగాసనాలతోనే మానవ ఆరోగ్యం పదిలం

## -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్,జూన్21,ప్రభాతవార్త



ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానవ ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి అన్నారు. అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్యశాఖ కార్యా లయంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రతిరోజు తమ దినచర్యలో యోగాను ఒక భాగం చేసుకో వాలన్నారు. యోగా చేసిన వారి మనసు ప్రశాంతంగా ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా ఉండోచ్చని, ఇమ్యూనిటిని పెంచుకోవచ్చని, కోపంను జయించవచ్చని, డిప్రెషన్‌ను తగ్గించవచ్చన్నారు. శరీరంలోని హార్మోన్లు సమ తూల్యంగా ఉంచుటకు యోగా ఎంతో దోహద పడు తుందన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, నాగేశ్వర్‌రావు, సుదీర్‌రెడ్డి, డిపివో ఎన్‌హెచ్‌ఎం ఎం.డి రుక్నుద్దిన్, డిడియం సామిత్, నీలిమ, వసంత, అశోక్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అరుణ్, పురుషోత్తం, ఫహీమ్, ప్రభా కర్, వెంకట్, వంశీ, ప్రవీణ్, శేషు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాకుల వేలం టెండర్లను విరమించుకోవాలి

భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త

కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం సింగరేణి బ్లాకుల వేలం వేయటాన్ని వెంటనే రద్దు చేయాలని, సింగరేణిలో రాజకీయ జోక్యం పక్కన పెడదామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కోమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిని బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ స్థాయి కంపనీలాగా చూడకూడదని, దాని వెనకాల లక్షలాది మంది ప్రత్య క్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. విభజన హామీల్లో భాగంగా బీజేపీ ప్రభుత్వం సింగరేణికి సహకరిస్తామని చెప్పడం జరిగిందని, బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ప్యాక్టరి ఏర్పాటు చేస్తామని ప్రకటించి నేటి వరకు అమలు చేయటం లేదన్నారు. సింగరేణి సంస్థకు ఆర్థికంగా సహకరించ కుండా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి ఖర్చు పెట్టుకొని టెక్ ఓవర్ చేస్తున్న బ్లాకులను సింగరేణికి ఇవ్వాలని, శ్రావణపల్లి బ్లాక్‌ను సింగరేణికి కేటాయించాలన్నారు. నూతన గనుల అనుమతులన్ని కేంద్ర ప్రభుత్వం వద్దనే ఉన్నాయని వాటిని అనుమతించాలని డిమాండ్ చేశారు. మరిన్ని నూతన ప్రాజెక్టులు రాకుంటే 2030 వరకు సింగరేణి పరిశ్రమ మూతపడే అవకాశం ఉన్నందున దీంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుండి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సింగరేణి పరిరక్షణకు తన వంతు సహకారం అందించాలని సూచించారు. సింగరేణిలో బ్లాకుల వేలంను ఆపని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని రాజ్‌కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు మోటపలుకుల రమేష్, మాతంగి రాంచందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులలో ఎంకా ఏమైనా పనులు మిగిలి ఉన్నట్లయితే నాణ్యతతో వాటిని కూడా త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, ఇంజనీరింగ్ అధికారులు ఎంపిడివోలను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపడు తున్న అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన కార్యచరణపై ఎంపిడివోలు, ఈఈలు, ఏఈలతో సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు నోట్‌బుక్స్ పుస్త కాలు, ఏక రూప దుస్తుల పంపిణిపై అధి కారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమా వేశంలో డీఆర్డీవో నాగపద్మజ, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, మెప్మా పీడీ భద్రు నాయక్, ఎంపిడివోలు, ఈఈ, ఏఈలు పాల్గొన్నారు.



# యోగా వలన శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారు

**-జిల్లా ప్రధానన్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ**

*జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :*

యోగా వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతారని, ఎన్ని సమస్యలు ఉన్నా తట్టుకునే శక్తి వస్తుందని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ సూచించారు. జనగామ జిల్లా కోర్టులో ప్రపంచ యోగా డే సందర్భంగా శుక్రవారం హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవాధికాఇ సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ ప్రపంచ యోగాదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారితో ప్రపంచ యోగా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ యోగా ముఖ్య ఉద్దేవం ప్రపంచంలో ఉన్న ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, శారీరకంగా, మానసికంగా దృఢంగా అవుతారని, ఎన్ని సమస్యలు ఉన్నా తట్టుకునే శక్తివస్తుందని అన్నారు. గాలి తీసుకొని వదలడం వలన రక్తం శుద్ధిపడి గుండెకు సంబంధించిన రోగాలు దరిచేరవన్నారు. అలాగే కార్యక్రమానికి హాజరైన జడ్జీలకు న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి సూర్యనమస్కారము, మరికొన్ని ముఖ్య ఆసనాలను చేసి అక్కడికి వచ్చిన వారితోకూడా చేయించారు. ఈసందర్భంగా ప్రతీ ఆసనానికి ఒక ఉపయోగం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిద్ద సమాధి శిక్షకురాలు ఆవుల ఇందిర యోగా సనాలలో చక్రాసనం, వజ్రాసనం, తారా సనం, పచ్చి ముత్తాసనం మొదలగు వాటిని చేయించారు.



ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రవీంద్ర శర్మతో పాటు జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప, బార్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, కె.శ్రీనివాస్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.భిక్షపతి, ఎం.రవీంద్ర, డిఫెన్స్ చీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బండ్ ప్లాంటేషన్ పనులు త్వరగా ప్రారంభించండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**క్షేత్రస్థాయిలో చెరువుల పరిశీలన**

*పోచమ్మ మైదాన్, జూన్ 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలోని చెరువు కట్టలపైన బండ్ ప్లాంటేషన్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని బల్దియా కమిషనర్







అశ్విని తానాజీ వాకడే ఉద్యానవన విభాగం అధికారులను ఆదేశించారు.

పరిశీలనలో భాగంగా కమిషనర్ శుక్రవారం వరంగల్ పరిధి క్రిస్టియన్ కాలనీలో గల నర్సరీ గొర్రెకుంట ప్రాంతంలో గల కట్టమల్లన్న చెరువు, ఎనుమాముల ప్రాంతంలో గల ముసలమ్మ కుంట ప్రాంతాల్లో పర్యటించి బండ్ ప్లాంటేషన్ కార్యచరణ ప్రణాళికను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ క్రిస్టియన్ కాలనీ నర్సరీని పరిశీలించి పెంచ బడుతున్న మొక్కలు, నిల్వ స్థితి గతులు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు. నగర పరిధిలోని కుంటలు, చెరువులు ఆక్రమణకు గురి కాకుండా కట్టపైన మొక్కలు పెంచాలని అందుకు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టి కల్చర్ అధికారి రమేష్, హార్టి కల్చర్ అసిస్టెంట్ ప్రిన్సి పాల్గొన్నారు.

# ఘనంగా వద్దిరాజు రవిచంద్ర వివాహ వార్షికోత్సవ వేడుకలు

*పోచమ్మ మైదాన్, జూన్ 21, ప్రభాతవార్త*

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, విజయలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గ్రేటర్ వరంగల్ నగరంలోని పోచమ్మ జంక్షన్‌లో వద్దిరాజు రవిచంద్ర యువసే. బిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి ఆలు బిర్యానీ ప్యాకెట్లతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత సహాయకులు కిరణ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సదంత్, తాళ్లపెల్లి రమేష్, పుష్ప తలయ, సిరిమల్ల కిరణ్, ఎరుకొండ వినయ్, నాగపూరి రమేష్, జనగాం మణికంఠ, షారు మాజ్, సంతోష్, చిన్న, శ్రీనివాస్, ప్రశాంత్, మధు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

**మదర్ థెరిస్సా ఆశ్రమంలో అన్నదానం**

కాశిబుగ్గ సొసైటీ కాలనీ మదర్ థెరిస్సా మానసిక వికలాంగుల



ఆశ్రమంలో వద్దిరాజు రవిచంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆశ్రమంలోని మానసిక వికలాంగులచే కేక్ కట్ చేయించారు. అనంతరం అన్నదానం నిర్వహించి వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు సిస్టర్ మరియా, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించాలి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**బిల్లుల చెల్లింపులకై క్షేత్రస్థాయిలో నిర్మాణ పనుల పరిశీలన**

*పోచమ్మ మైదాన్, జూన్ 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో జరగుతున్న నిర్మాణ పనుల్లో నిబంధనలు పాటించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. శుక్రవారం వరంగల్ పరిధి సాకరాశి కుంట, ఎస్సీ కానల, కీర్తిబార్ ప్రాంతాలతో పాటు బొమ్మల గుడి వద్ద నిర్మించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్దేశిత ప్రమాణాల మేరకు చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని నాణ్యతా ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటిస్తూనే అభివృద్ధి పనులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాస్, డిఇ రవి కిరణ్, ఏఈ మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.






# నిత్యా జీవితంలో యోగ భాగం అవ్వాలి

**-యోగతో మానసికంగా శరీరకంగా ఆరోగ్యం బాగుంటుంది....**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు**

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



నిత్య జీవితంలో యోగ భాగం అవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. ఉదయం ఏడున్నర నుండి ఎనిమిది పదిహేను నిమిషాల వరకు యోగ కార్యక్రమాలు జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి స్వయంగా పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. యోగ చేయడం వలన ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గుతుందని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిలాన సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్ కంప అక్షయ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితా వాని, న్యాయవాదులు, హార్ట్ ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రం ప్రతినిధులు, కోర్టు సిబ్బంది మరియు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం కూడా దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*

నిథమ్ లో టూరిజం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపిఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ (నిథమ్) గచ్చిబౌలి, హైదరాబాద్ లో టూరిజం కోర్సులు చేయడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆమోదిత కళాశాల నిదమ్ లో ఇంటర్, డిగ్రీలో బీఎస్సీ, బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రక్రియ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు జాతీయ, అంత ర్జాతీయ స్థాయి కంపెనీలలో పని చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు దేశంలోని హాస్పిటాలిటి ఇండస్ట్రీలో అవకాశాలు లభిస్తాయాన్నారు. జాతీయ స్థాయి విద్యావిధానంతో నిథిమ్ లో ఉన్నత ప్రమాణాలతో కోర్సులు అందిస్తున్నదని, అడ్మిషన్స్, ఇతర వివరాలకై హైదరాబాద్ లోని నిథమ్ కార్యాలయపు 9553700034, 9553700035 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హెచ్‌ఎంవి, ఎల్‌ఎంవి డ్రైవర్ల ఎంపిక

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 35మంది హెచ్ఎంవి డ్రైవర్లు, 19మంది ఎల్ఎంవి డ్రైవర్ల ఎంపిక ప్రక్రియ శుక్రవారం 21-06-2024 హనుమకొండ ములుగు రోడ్డులోని టీజీఎస ఆర్‌టిసి జోనల్ స్టాఫ్ ట్రేనింగ్ కాలేజి నందు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు.



ఈ ఎంపిక ప్రక్రియ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవిలత, ఆర్టీసి ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసి వరంగల్ డిప్యూటి ఆర్ఎం, మాధవరావు(ఎం) ప్రిన్సిపాల్ అర్పిత, పర్సనల్ ఆఫీసర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో పైవారిని ఎంపిక చేయడం జరిగిందని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ అర్పిత ఒక ప్రకటనో తెలియజేశారు.

## ప్రొ.జయశంకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొ.జయశంకర్‌సార్ 13వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జయశంకర్‌సార్‌సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎండి.మదార్, పాము శ్రీనివాస్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, గుగ్గిళ్ల యాకయ్య, తాడెంరవి, కమ్మగాని పరమేశ్వర్, నక్క నాగయ్య, పొన్నం యాగయ్య గాదెపాక శ్రీనివాస్, గర్వందుల మల్లేశ్, లకావత్ నాగరాజు, దిండిగాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవం

తరిగొప్పుల, జూన్ 21 ప్రభాతవార్త :

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని దూరంచేసి శారీరకంగా దృఢంగా చేసే దివ్య ఔషధమే యోగా అని, ప్రతీ ఒక్కరూ తన జీవనశైలిలో భాగంగా యోగాను అలవర్చుకోవాలని ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కొన్నెరాజు, కలకుంట్ల రాజేందర్, పోషయ్య, కిష్టయ్య, వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఎస్‌యుఐ జాతీయ ప్రతినిధి

రఘునాథపల్లి, జూన్ 21 ప్రభాతవార్త :



ఎంపీ డా.కడియం కావ్యను ఎన్ఎస్‌యుఐ జాతీయ ప్రతినిధి బోనాసి క్రాంతికుమార్ నేతృత్వంలో మండలం లోని మండేలగూడెం గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకడియం శ్రీహరి మాట్లాడుతూ మండేలగూడెం గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఈనెలలో విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా క్రాంతికుమార్ పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా తనవంతుగా 300నోట్‌బుక్స్‌ను అందించారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు డ్యాగల రాజశేఖర్, ఓబీసీసెల్ అధ్యక్షుడు సిహెచ్.వేణు, సిహెచ్.నాగభూషణం, పి.రఘుపతి, నర్సింగం, డ్యాగల గణేష్, వెంకటేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన ఎంపీటీసీ లలిత శ్యామ్‌కుమార్‌రెడ్డి

చిల్పూర్, జూన్ 21 ప్రభాతవార్త :

చిల్పూరు మండలం రాజవరం గ్రామ ఎంపీటీసీ మరిపెల్లి లలిత శ్యామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఎంపీ డాక్టర్ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజవరం గ్రామ పరిధిలో ఉన్నటువంటి కస్తూర్బా స్కూల్‌కు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని కోరగా ఎంపీ సానుకూలంగా స్పందించిందని తెలిపారు. కార్యక్రమంలో నల్ల ఎల్లయ్య, ఎడ్ల యాదగిరి, ఎడ్ల శ్రీనివాస్, నల్ల రాజయ్య, నల్ల లింగయ్య, కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## క్రీస్తుజ్యోతి కళాశాలలో ఇంటర్నేషనల్ యోగా డే

జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :



జనగామ మండలం యశ్వంతా పూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు యోగా వలన కలిగే ఉపయోగాలను గురించి ఈషా ఫౌండేషన్ ప్రతినిధులు జ్యోతి, శ్రీ ప్రియ, అనిల్, జలజ తెలియచేశారు. ఈకార్యక్రమంలో దాదాపు ఐదువందలమందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. యోగా సాధన నిరంతరం చేయడం వల్ల శారీరకంగా, ధృఢంగా ఉంటారని తెలియచేస్తూ విద్యార్థులకు యోగ ఆసనాల గురించి తెలియచేశారు. సద్గురు అప్లికేషన్ వాడుతూ యోగా గురించి తెలుసుకోవచ్చునని వివరించారు. యోగా ఫౌండేషన్ ప్రతినిధులను కళాశాల డైరెక్టర్ ఫాదర్ విజయపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీరెడ్డి స్వప్న, ఆనంద్‌రెడ్డి, కాసాల సంతోష్‌కుమార్, నాగరాజు, సంతోష్‌యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యను విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- బడుల్లో మౌలికవసతుల పనులపై దృష్టిసారించాలి**

**- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి**

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు**

**-స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మెరుగైన విద్యను పేద విద్యార్థులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా అధ్యక్షతన అమ్మ ఆదర్శ పాఠవాలల అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు, గుణాత్మక విద్య అందించడంపై స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ స్థాయిలో జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మండల నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని నియోజకవర్గ విద్యాశాఖ సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**- పాఠశాలల్లో కనీస మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించాలి..:**

ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ పాఠశాలను ఎంఎస్ఓలు, ఎంఎన్ఓలు సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశీలించాలని, మిగిలిన మరమ్మతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. దాదాపు జిల్లాలోని అన్ని పాఠశాలలకు కొత్తగా పధోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపట్ల నమ్మకం పెంచే విధంగా ఆసక్తితో శ్రద్ధగా పనిచేయాలన్నారు. పాఠశాలల్లో కల్పించే మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టిసారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో వందశాతం తాగునీటి సరఫరా అందించాలని, త్రీ ఫేస్ విద్యుత్‌సరఫరా, మరుగుదొడ్లు, వసతిగృహాల్లోనూ మూత్రశాలలు, కిచెన్‌షెడ్డులు, అదనపు తరగతి గదుల నిర్మాణం, ఫెన్సింగ్, ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ తదితర పనులు అధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే ప్రతీ పాఠశాల ఆవరణలో తప్పనిసరిగా పచ్చదనాన్ని పెంపొందించాలని, వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలల్లో వసతి గృహాల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ బడిలో ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, మందులు సరిపడ అందుబాటులో ఉండాలని సూచించారు.

**- విద్యార్థుల భవితవ్యాన్ని సరైన దిశగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే..:**

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెలగాలని, విద్యార్థులపై వారి ప్రభావం చూపుతుందని, విద్యార్థుల భవితవ్యాన్ని సరైన దిశగా తీర్చిదిద్దే బాధ్యత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఉపాధ్యాయులు ప్రతీరోజు బడులకు హాజరు కావాలని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, హాజరు రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, విద్యార్థుల తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్చాలని ఆదేశించారు. ప్రతీరోజు సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించాలని, విద్యార్థులకు చదువుపట్ల అండగా ఉండాలన్నారు. సంవత్సరానికోసారి బడుల్లో విద్యార్థులకు సాంస్కృతిక, సామిత్యపరమైన ఆటలు, క్రీడా కార్యకలాపాలు జరగాలని, వాటిలో గెలిచిన వారికి బహుమతులు అందించాలన్నారు. విద్యార్థుల జ్ఞాపకశక్తి మెరుగయ్యే విధంగా ప్రోత్సహించాలని వివరించారు. ప్రతీ బడిలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు.

**- ఏడు మండలాల్లోని ఏడు బడులకు ఉత్తమ పాఠశాల పురస్కారాలు అందచేస్తాం..:**

నియోజకవర్గంలోని ఏడు మండలాల వారీగా ఏడు అంశాలలో ఏడు మండలాల నుంచి ఒక్కొక్క పాఠశాల చొప్పున ఏడు బడులను ఎంపికచేసి ఉత్తమ పాఠశాల పురస్కారాలను అందచేస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఇందులో మొదటి, ద్వితీయ, తృతీయ అవార్డుల వారీగా మొదటి పురస్కారం కింద రూ.25లక్షలు, ద్వితీయ పురస్కారం కింద రూ.15లక్షలు, తృతీయ పురస్కారం కింద రూ.10లక్షల నగదు బహుమతిని అందిస్తామన్నారు. అందించిన ఆ నగదును పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలని తెలిపారు. అలాగే కండియం ఫౌండేషన్ ద్వారా ఏడు మండలాల వారీగా ఒక్కో బడి చొప్పున ఉత్తమ ప్రధానోపాధ్యాయులను ఎంపికచేసి పురస్కారాలను అందించి వారికి రూ.50వేల నగదు బహుమతిని అందచేస్తామన్నారు. అదేవిధంగా ఏడు మండలాల వారీగా ఒక్కో పాఠశాల చొప్పున ఇద్దరికి (విద్యార్థిని విద్యార్థులకు) మొత్తం 14మందిని ఎంపికచేసి రూ.50వేల నగదు బహుమతిని ప్రోత్సాహకాల కింద అందచేస్తామని తెలిపారు.

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు..:**

ఇక్కడ ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామని, పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం మనబాధ్యత అని పేర్కొన్నారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, పనిచేయాలనే ఉద్దేశం లేకపోతే బదిలీ చేయించుకోవాలని సూచించారు. అందరూ సమన్వయంతో పారదర్శకంగా పనిచేయాలని, అలాగే మెరుగైన ఫలితాలు సాధించి బడులను బలోపేతం చేయాలని, వచ్చే పది ఫలితాల్లో జిల్లాను ప్రథమస్థానంలో నిలబెట్టాలని తెలిపారు.

**- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మొత్తం 67బడులను మన ఊరు మనబడి కింద గుర్తించారని, వాటిలో ప్రాథమిక పాఠశాలల 40, ఉన్నత పాటవాలలు 27 ఉన్నాయన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 121పాఠశాలలను గుర్తించి 88శాతం వాటిల్లో పనులు పూర్తయ్యాయని వివరించారు. ప్రధానంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, కాంపౌండ్‌వాల్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని, వచ్చే వారంలోగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులను సకాలంలో వెంటనే పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆదేశించారు. బడుల్లో విద్యార్థుల సంఖ్యను హాజరుశాతాన్ని పెంచాలని, ప్రతీరోజు బాధ్యతాయుతంగా పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించాలని, వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ఆహార నిల్వలు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార మెనూ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారంపట్ల మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. చేతుల పరిశుభ్రత పాటించాలని, శుచిరుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ బడులను బలోపేతం చేసి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా, మెరుగైన ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఈఓ కె.రాము, మండలాల ప్రత్యేక అధికారులు, మండల నోడల్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీవోలు, సంబందిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# మానసిక ఎదుగుదలకు యోగా చాలా అవసరం

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త

మానసిక ఎదుగుదలకు యోగా చాలా అవసరం అని ఇటుకాలపల్లి జడ్పీఎచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతరాజు రమాదేవి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణం నందు ఇటుకాలపల్లి గ్రామం జడ్పీఎచ్ఎస్ పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోతరాజు రమాదేవి ఆధ్వర్యంలో యోగ డే సందర్భంగా పాఠశాల పిడి దొంతి శ్రీలత యోగ కార్యక్రమ నిర్వహణలో ప్రార్థన సమయం యందు పిల్లలచే యోగా ఆసనాలు పిల్లలచే చేయిస్తూ పిల్లలకు యోగ చాలా అవసరం ఆరోగ్యపరంగా మానసిక ఉల్లాసం పెంపొందిస్తూ పిల్లల పెరుగుదలకు మరియు ఎంతో నైపుణ్యాలను ఉన్నత లక్ష్యాలు సాధించడానికి ఉపయోగపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గూడూరు కిరణ్, ఏ.రవీందర్, నాజ్ ఫాతిమా, పి సుధాకర్, బొచ్చు రఘుపతి, అనంతుల ప్రభాకర్, బి కల్పన దేవి, కే డేనియల్ పాల్, ఎస్ ప్రతాప్, బి వెంకటయ్య,జి ఆండాలు, ఎం అరుణ, సిహెచ్ చందన, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలోని జాతీయ సేవ పథకం యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం పాటించారు. ఈ సందర్భంగా కళాశాలలోని సిబ్బంది అందరు యోగా ఆసనాలు చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగ యొక్క ప్రాముఖ్యత తెలిపారు. యావత్ ప్రపంచానికి వారసత్వం రూపంలో భారతదేశం యోగ అందించిందని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దినచర్యలో భాగంగా తప్పకుండా చెయ్యాలని తెలిపారు మరియు దీని ద్వారా అందే ఆరోగ్య ప్రయోజనాల గురించి వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరికి ఒత్తిడి ఉందని



తెలుపుతూ యోగా ద్వారా ఒత్తిడిని జయించవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శివనాగ శ్రీను, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి రమేష్, ఏక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనాథ్, యం సమ్మయ్య, డాక్టర్ లకన్ సింగ్, డాక్టర్ జి.ప్రసూన, డాక్టర్ టి సుమతి, యం.నరేందర్, డాక్టరన యం.శైలజ, పి త్యాగయ్య, వీరన్న, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ ఆర్ కుమారస్వామి, బి రమేష్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...:** యోగాతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత, వస్తుందన్నారు. జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు. అనంతరం యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆనంద్ గోవిందరావు ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, సూపరింటెండెంట్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జయముఖి కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందుకు యోగా గురువు ములుక ఐలయ్య ఆధ్వర్యంలో ఆసనాలు వేయించగా అధ్యాపకులు, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆసనాలు వేసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొ.జానకి, శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అకాడమిక్ డీన్ హమీద్‌పాషా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సతీష్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉప్పరపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు యోగాసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, మాధవి, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు, బిజెపి కార్యకర్తలు యోగా సాధనతో యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని వివిధగ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులు యోగసాధనలో కూర్చుపెట్టి ధ్యానం చేయించడంతో పాటు యోగాతో యోగక్షేమం, సంపూర్ణ ఆరోగ్యం, ఎక్కువ కాలం జీవించే విషయాలను అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ధ్యాన యోగం, ఆసనాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆయా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన 10వ వార్డు కౌన్సిలర్

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



మృతుడి కుటుంబాన్ని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పరామర్శించారు. శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ పట్టణంలోని పదో వార్డులో గల యార్య మల్లయ్య తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేసి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ తదనంతరం వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ వార్డులోని ముఖ్య నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడాల భిక్షపతి, వలస సత్యనారాయణ, ఆరెపల్లి బాబు, పస్తం ఎల్లస్వామి, కటకం లక్ష్మీనారాయణ, పస్తం కృష్ణ, ఎడెల్లి మల్లయ్య, మొయిన్ పాషా, పస్తం హనుమంతు, సామల నర్సింగం, పస్తం రాము తదితరులు పాల్గొని సంతాపం తెలియజేశారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నల్లబెల్లి, జూన్ 21, ప్రభాతవార్త



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక చోటు నుండి మరొక చోటుకు వెళ్లే బదిలీ తప్పనిసరి అని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ నల్లబెల్లి బ్రాంచి మేనేజర్ జనార్దన్ పేర్కొన్నారు. స్థానిక బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్న నిఖిల్ ఇటీవల ఖమ్మం జిల్లా కేంద్రానికి బదిలీ కావడంతో శుక్రవారం భోజన విరామ సమయంలో స్థానిక బ్యాంకులో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిఖిల్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఉద్యోగి ఎక్కడ పనిచేసినా తన కర్తవ్య నిర్వాహణలో పారదర్శకంగా ఉంటే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని మేనేజర్ గుర్తు చేశారు. అనంతరం ఆయనకు మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బత్తుల సాంబయ్య, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, క్యాషియర్, నవీన్, బ్యాంకు మిత్ర, ప్రమోద్, రాకేష్, సిబ్బంది, ఖాతదారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త



రైతులను మోసం చేస్తున్న నకిలీ విత్తన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ పేదల ఆర్థిక రాజ్యాధికారి సమితి బాధ్యుడు సింగారపు ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో రోజు రోజుకు విత్తన కంపెనీలు పుట్టగొడుగుల్లా వస్తున్నాయన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే మార్కెట్లో చలామణి అవుతున్నాయన్నారు. వాటిని నమ్మి పంట సాగు చేసిన రైతులకు విత్తనాలు మొలకెత్తక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాముగౌడ్, మధు, వీరస్వామి, అశోక్‌రెడ్డి, మల్లయ్య, సాంబయ్య, కుమారస్వామి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర పురుషుల పొదుపు సంఘంలో కంప్యూటర్ ప్రారంభోత్సవం

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల చంద్రపురుషుల పొదుపు సంఘం నూతన కంప్యూటర్‌ను సంఘ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం పాలకవర్గంతో కలిసి ప్రారంభం చేశారు. సహకార వికాస సంస్థ(సిడిఎఫ్) ఆధ్వర్యంలో దుగ్గొండి పురుషుల పొదుపు సమితి పరిధిలో చంద్రయ్యపల్లి సంఘం ఉన్నది. పూర్తి స్థాయిలో కంప్యూటరీకరణ చేయాలనే లక్ష్యంతో సీడీఎఫ్ శ్రీకారం చుట్టిందని అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బానోతు రమేష్, పాలకవర్గ సభ్యులు సల్వాల ప్రభాకర్, మామిడి ఐలయ్య, పాక రాజయ్య, బాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు సాంబయ్య అజ్మీర జితేందర్, వడ్డెపల్లి మృత్యుంజయుడు, బాషబోయిన చరణ్‌రాజ్, తంగెళ్లపల్లి గణేష్, సంఘం గణకుడు ఏడెల్లి మహేందర్‌రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# త్రాగునీటి బోరింగ్ పంప్ పక్కనే సెప్టింక్ ట్యాంకు నిర్మాణం...!

-తొలగించాలంటూ గ్రామస్తులు ఆగ్రహం

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త

గ్రామస్తుల కోసం ఏర్పాటు చేసిన త్రాగునీటి బోరింగ్ పంపు పక్కనే ఓ వ్యక్తి సెప్టెంట్ ట్యాంకు నిర్మాణం చేశాడు. వెంటనే అట్టి నిర్మాణాన్ని తొలగించాలంటూ గ్రామస్తులు తిరగబడ్డారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కోనాపురం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే గ్రామస్తుల కోసం ప్రభుత్వం బోరింగ్ పంపు ఏర్పాటు



చేసింది. వ్యవసాయ పనులకు వెళ్లే వారు. ఇదే దారిగుండా వెళ్లే వాళ్లు ఇట్టి బోరింగ్‌ను వినియోగించుకునేవారు. కానీ ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నూతన గృహ నిర్మాణం చేస్తూ బోరింగ్ పంపు సమీపాన సెప్టెంట్ ట్యాంకు నిర్మాణం చేశాడు. ఇట్టి నిర్మాణం వల్ల కాలకృత్యాల ద్వారా వచ్చే నీళ్లు బోరింగ్ పంపు సమీపాన ఉండడంతో కలుషితమై రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామస్తులు శుక్రవారం సాయంత్రం సదరు వ్యక్తిపై తిరగబడి నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చెన్నారావుపేట, జూన్ 21, ప్రభాతవార్త

నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడుతుందని విద్యుత్ డీఈ శ్రీధర్ తెలిపారు. నెక్కొండ 132/33 విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మెంటెనెన్స్ పనులు ఉన్నాయన్నారు. దీంతో నెక్కొండ, చెన్నారావుపేట, మండలాల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిచిపోతుందన్నారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# ఘనంగా జయశంకర్ వర్ధంతి

*భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త*



తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పలువురు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టిఎన్‌జివో అద్యక్షులు బూరుగు రవి ఆద్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథరామారావు, రాష్ట్ర కార్యదర్శి ఠాకూర్ జ్ఞానేశ్వర్ సింగ్, ఉపాధ్యక్షులు ఎండి గౌస్‌ఉద్దిన్, సత్యనారాయణ, రాజ్‌కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించగా మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్‌లు మేకల రజిత, జక్కం రవికుమార్, బద్ది సమ్మయ్య, నూనే రాజు, ధార పూలమ్మ, బండారి రవి, కట్కోజుల రవి, బుర్ర రాజు, శ్రీకాంత్‌పటేల్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో యెగా డే వేడుకలు

*భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త*



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో యోగా సాధన కార్యక్రమంను నిర్వహించగా పలువురు అధికారులు పాల్గొన్నారు. ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్, అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, అధికారులు జోతి, రవికుమార్, సీజే సురేఖ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత్స్య సంఘం డైరెక్టర్లు అసంతృప్తి

**-గణపసముద్రం మత్స్య సంఘం చైర్మన్ ఎన్నిక వాయిదా**

**-వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన డిసిఓ**

**-ఉప్పలయ్యకు చైర్మన్ ఇస్తే రాజీనామాకు సిద్దమన్న డైరెక్టర్లు..!**

*గణపురం, జూన్ 21, ప్రభాతవార్త*

గణప సముద్రం సరస్సు మత్స్య సంఘం చైర్మన్ ఎన్నికల్లో డైరెక్టర్ల అసంతృప్తితో ఎన్నిక వాయిదా పడింది. శుక్రవారం గణపురం మండల క్రేంద్రంలోని రైతు వేదికలో చైర్మన్ ఎన్నిక నిర్వహించేందుకు జిల్లా డిసిఓ శైలజ హాజరయ్యారు. డిసిఓ శైలజ ఆధ్వర్యంలో చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. మధ్యాహ్నాం 12 గంటలకు మత్స్యసంఘం తొమ్మిది మంది డైరెక్టర్లు చైర్మన్ ఎన్నికకు హాజరయ్యారు. ఆ తర్వాత ఎన్నిక కోసం నామినేషన్ వేయాలని డిసిఓ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బుద్దారం గ్రామానికి చెందిన మల్లవేణి ఉప్పలయ్యను చైర్మన్ చేయాలని ప్రతిపాదన చేయడం జరిగింది. దీంతో ఎన్నికలలో పాల్గొన్న మిగితా డైరెక్టర్లు అందరు ఒక్కసారిగా ఉప్పలయ్యను చైర్మన్ గా వద్దంటూ వ్యతిరేకించారు.దీంతో చైర్మన్ ఎన్నిక రసాభాసగా మారి నామినేషన్లను నిలిపివేశారు. దీంతో సుమారు రెండు గంటల పాటు చైర్మన్ ఎన్నిక డైలమాలో పడింది. చైర్మన్ ఎన్నికల్లో పాల్గొన్న డైరెక్టర్లకు సంబంధిత రాజకీయ నాయకులు పదేపదే ఫోన్లు చేయడం వారిని బయటికి పిలిచి మాట్లాడారు. దీంతో ఎన్నికపై అనిచ్చితి నెలకొంది. ఉప్పలయ్యను చైర్మన్ గా ఎంపిక చేస్తే మద్దతు తెలిపేది లేదని కొందరు డైరెక్టర్లు బాహాటంగానే అన్నారు. అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమనే అభిప్రాయం కూడా వ్యక్తం అవుతుంది. ఇతర సంఘమంతా జరుగుతుండగానే ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి బిసిఓ వెళ్ళిపోయారు. చైర్మన్ ఎన్నిక సందర్భంగా చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, గణపురం ఎస్ఐ సాంబమూర్తి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# స్పోర్ట్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశ పోటీలు

**-మండల విద్యాధికారి రఘుపతి**

*మహాముత్తారం, జూన్ 21, ప్రభాతవార్త*

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్, ఆధ్వర్యంలో నడిచే హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ నందు 4వ తరగతిలో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక పోటీలకు విద్యార్థులను పంపించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు (4వ తరగతి కొరకు 8-9 సంవత్సరాలలోపు అనగా 01.09.2015 నుంచి 31.08.2016 లోపు) ఉండాలని తెలిపారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, మండల స్థాయిలో ఎంపికలు తేది 25.06.2024 నిర్వహించబడుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాల స్టడీ, ఏజ్ సర్టిఫికెట్, లేటెస్ట్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో (కలర్), మూడవ తరగతి ప్రొగ్రెస్ రిపోర్ట్ ఒరిజినల్, జిరాక్, కమ్యూనిటీ సర్టిఫికెట్ ఒరిజినల్, జిరాక్స్ పత్రాలతో నేటి నుండి 25.06.2024 వరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పరిక్షలకు ఎత్తు, బరువు 30 మీటర్స్ ఫ్లేయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, షటిల్ రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్, 1కేజి మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్స్ రన్, మెడికల్ టెస్ట్ ఏజ్ వెరిఫికేషన్ నిర్వహించబడుతుందన్నారు. మరిన్ని వివరాలకు...ఎస్. రోజ (ఇంచార్జ్ ఎంఐఎస్) ఎం. శ్రీనివాస్, సిసిఓ. ఎమ్మార్సీ, మహాముత్తారం సెల్ నెంబర్ 8978227586, 9912393273 లను సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

**-కుట్టు మిషన్ కేంద్రం ప్రారంభోత్సవంలో**

**ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు**

*మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామంలో శ్రీ లక్ష్మీ మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని శుక్రవారం మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్రావు ఎంపీడీవో శ్యాంసుందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి కోసం స్వశక్తితో ముందుకు సాగాలని అందుకు ప్రభుత్వం ఎప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారం ఎంపిటిసి అవీర్నేని ప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, ఏపీఎం కమల, మల్లారం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింగరావు, సీసీ రతన్ సింగ్, వివోఏలు అంజలి, శ్రీదేవి మరియు దుర్గా మహిళా సంఘు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

*మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి అధ్యాపక, విద్యార్థులు నివాళులర్పించడం జరిగింది. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి అధ్యాపకులు మాట్లాడుతూ... ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ కోస చేసినటువంటి ఉద్యమానికి సంబంధించిన అనేక విషయాలు గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ అధ్యాపకులు వెంకట్ రెడ్డి, కరుణాకర్, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, రవి, జైపాల్ ఉమామహేశ్వరి, కార్యాలయ సిబ్బంది రవి, షబ్బీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

# కేటికే 5వ గనిలో ఏఐటియుసి ధర్నా

*భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో ఏఐటియుసి ఆద్వర్యంలో శుక్రవారం ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ మాతంగి రాంచందర్, బ్రాంచీ అసిస్టెంట్ సెక్రటరీ ఎండి ఆసీఫ్‌పాష మాట్లాడుతూ హైదరాబాద్‌లో జరగనున్న బొగ్గు గనుల వేలం పాటలో మన సింగరేణి బొగ్గు బ్లాక్‌లు మన సింగరేణికి కేటాయించాలని, రాబోయే రోజుల్లో మన సింగరేణి తల్లిని కాపాడుకోవడానికి అవసరమైతే సమ్మెకు సిద్ధంగా ఉండాలని కార్మికులను ఈ సందర్భంగా కోరారు.మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణమూర్తి, రాజేందర్, రాయమల్లు, తిరుపతిరెడ్డి, రమేష్, రామన్న, సుధాకర్, వంశీకృష్ణ, సాదకర్, మున్సీ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతి ప్రవేశ పోటీలు

*భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త*

స్పోర్ట్స్ అధారిటి ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ ఆద్వర్యంలో నడిచే హకీంపేట, కరీంనగర్, అదిలాబాద్ స్కూల్స్ నందు 4వ తరగతి ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపికలు నిర్వహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపిక పోటీలకు విద్యార్థులను పంపించటం జరుగుతుందని భూపాలపల్లి మండల విద్యాశాఖాధికారి కోడేపాక రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు వచ్చే విద్యార్థుల వయస్సు 4వ తరగతి కొరకు 8 నుండి 9 సంవత్సరాల లోపు అనగా 01.09.2015 నుండి 31.08.2016 లోపు ఉండాలని సూచించారు. మండల స్థాయి ఎంపికలు తేది 25.06.2024 నిర్వహించటం జరుగుతుందని వివరాలకు 8096357397 సంప్రదించాలని కోరారు.

# ఘనంగా యోగ డే వేడుకలు

*భూపాలపల్లి, జూన్21, ప్రభాతవార్త*

అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలో పలువురు యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బీజేపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిర్వహించిన యోగ సాధన కార్యక్రమంలో శ్రీ పరివార్ యోగ గురువు కుమార్ బాబుజీ ఆద్వర్యంలో కార్యకర్తలతో కలసి యోగ సాధన చేయటం జరిగింది. ఈ కార్యక్రమలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, నాయకులు కన్నం యుగేందర్, దొంగల రాజేందర్, దొంగల కుమార్, వేశాల సత్యవతి, సామల మదుసూదన్‌రెడ్డి, తుమ్మేటి రాంరెడ్డి, మాచనవేని రవీందర్, చెక్క శంకర్, మారేళ్ల సేనాపతి, కోర సుధాకర్, కంచం నర్సింహామూర్తి తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ ఆద్వర్యంలో విద్యార్థులు యోగా సాధన చేశారు.



## లింగ్యాతండా(బి)లో త్రీఫేస్ విద్యుత్ ఏర్పాటు

కురవి,జూన్21,ప్రభాతవార్త



మండలంలోని లింగ్యతండా(బి) గ్రామపంచాయతీకి దాదాపు రూ.5లక్షల ఖర్చుతో గొల్లచర్ల సబ్‌స్టేషన్ నుండి లింగ్యతండాకు 11కేవి త్రీఫేస్ విద్యుత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు హరిలాల్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సహకారంతోనే ఈ విద్యుత్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పది సంవత్సరాలు కాలం వెళ్లదీశారే తప్పా ఏలాంటి పనులు చేయలేదన్నారు. తాళ్లసంకీస సబ్‌స్టేషన్ నుండి వస్తున్న విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా తండాల్లో ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ తీగెలను కూడా మార్చడానికి రూ.లక్షతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. తండావాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట మాలోతు రమేష్‌నాయక్, సంతోష్‌నాయక్, తండావాసులు ఉన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

బయ్యారం,జూన్21,ప్రభాతవార్త



మండలంలోని కొత్త ఇర్సులాపురం గ్రామానికి చెందిన బయ్య శ్రీనివాస్ సూడి గేదె మేత కోసం వెళ్లగా మోటారుబావి వద్ద తెగిపడి ఉన్న విద్యుత్ తీగెలు తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. దీని విలువ సుమారు 70వేలు ఉంటుందని గేదె యజమాని విచారం వ్యక్తం చేశారు. గేదెకు ఇన్సూరెన్స్ ఇప్పించాలని పశువైద్యాధికారిని కోరుతున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా భూమిని కేటాయించాలి

మరిపెడ,జూన్21,ప్రభాతవార్త



బృహత్ పల్లె ప్రకృతి వనం కోసం తమ నుండి సేద్యం చేస్తున్న భూమిని తీసుకున్న ప్రభుత్వం మరోచోట భూమిని వెంటనే కేటాయించాలని భూఇమిని కోల్పోయిన రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని బుర్హాన్‌పురం శివారులో బృహత్ పల్లెప్రకృతి వనం ఎదుట వారు మాట్లాడుతూ గత నలబై సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఇనాం భూమికి 2007లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. 2020లో నాటి ప్రభుత్వం బృహత్ పల్లెప్రకృతివనం ఏర్పాటు చేసేందుకు భూమా లింగయ్య, సాలయ్యలకు చెందిన 161/7 సర్వే నెంబర్‌లోని ఎకరం పది గుంటల వ్యవసాయ భూమిని తీసుకొని అందుకు బదులుగా వేరేచోట తమకు భూమిని కేటాయిస్తానని రెవెన్యూ అధికారులు హామి ఇచ్చారని ఇప్పటి వరకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. మరిపెడ తహశీల్దారు కార్యాలయంలో పలుమార్లు మొరపెట్టుకున్నా అధికారులు దాటవేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు భూమిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు వేరే జీవనాదారం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే తమకు భూమిని కేటాయించాలని వేడుకున్నారు. ఈ నిరసనలో భూమా వీరయ్య, కోట శ్యామ్ సుందర్‌రెడ్డి, పెరుమాళ్ల వీరబాబు, పాల వెంకన్న, బాల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నెక్కొండ, జూన్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన అన్నారపు వీరన్న తల్లి అన్నారపు ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శికుమార్‌లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మండల నాయకులు కుసుమ చెన్నకేశవులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మరబోఇన రమేష్,పొలిశెట్టి బాను, రామారపు రాము, గంధం సుధాకర్, రావుల నరసింహారెడ్డి, వనం ఏకాంతం, లైసెట్టి వినయ్, పెదకాసు మల్లమ్మ, తదితరులు మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అరుంధతి రాయ్‌పై ఉపా కేసులు ఎత్తివేయాలి

-నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలి

-సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



రచయిత్రీ అరుంధతి రాయ్‌పై, ప్రొఫేసర్ షేక్ షౌకత్‌ముస్సేన్‌లపైన పెట్టిన ఆన్‌లా ఫుల్ ప్రివెంటివ్ యాక్ట్(ఉపా) పేరుతో ప్రాసిక్యూషన్ చేయడాన్ని నిలిపి వేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేశారు. కాశ్మీర్ సమస్యలపై 14 సంవత్సరాల క్రిందట మాట్లాడిన దాన్ని తిరిగదోడి ఆమెపై మోడి ప్రభుత్వం అక్రమ కేసును బనాయించి వేధించే చర్యలను మానుకోవాలని మోడి ప్రభుత్వం ప్రజాస్వామిక వాదులను, హక్కుల కోసం ఉద్యమించే వారిపైన హింసించే చర్యలను నిలిపివేయాలని కోరింది. కాశ్వీర్ సమస్య భారతదేశంలో సుదీర్ఘకాలం కాశ్వీర్ జాతి హక్కులను కాపాడడానికి స్వయం ప్రతిపత్తికై జరిగిన పోరాటం దానికి దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ సంపూర్ణ మద్దతు లభించింది. దేశంలో ప్రజల హక్కులు హరించబడినప్పుడు దేశ పౌరులు మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, పార్టీలు స్పందించాయి. స్పందించి తమ గొంతును వినిపించడం, హక్కులు కాపాడాలని తెలపడం ప్రజాస్వామ్యంలో సహేతుకమైనది. మోడి ప్రభుత్వం ప్రశ్నించే వారందరినీ ముఖ్యమంత్రి అయినా, మేధావులైనా జైళ్లలో పెట్టి హింసించడం అప్రజాస్వామికమైనది. దీనిని దేశ ప్రజలందరు వ్యతిరేకించాలన్నారు. దేశంలో ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షను లేకేజ్ బాద్యులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న, గడ్డం సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పాకాల మహిళా బ్యాంకులో ఉచిత కుట్టు శిక్షణా శిభిరం ప్రారంభం

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త



నర్సంపేట హృదయ స్పందన హోప్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో పాకాల మహిళా బ్యాంక్ నందు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని పాకాల మహిళా బ్యాంక్ అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెండెం రాజేశ్వరి మాట్లాడుతూ 45 రోజుల పాటు జరిగే శిక్షణ శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛంధంగా నడిచే కుట్టు శిక్షణ శిబిరానికి తన వంతు సాయంగా కుట్టు మిషన్లు అందించిన నర్సంపేటలోని భవిత ట్యుటోరియల్ సంజన, ఉష ఉదయ్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శిక్షణానంతరం పాకాల మహిళా బ్యాంకులో స్వయం ఉపాధి కల్పించనున్నట్లు రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో హృదయ స్పందన హోప్ సేవా కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, సొసైటీ గౌరవ అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్, కల్లెపల్లి సురేష్, గుర్రపు అరుణ, పాలడుగుల అనిత, గొర్రె రాధా, పూజారి హేమ, రుద్రమదేవి, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు రజిత, శ్రీలత, పాకాల మహిళా బ్యాంక్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన మైనార్టీ నాయకులు

నెక్కొండ, జూన్ 21,ప్రభాతవార్త



మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, డైరెక్టర్లు మహ్మద్ ఖలీల్, రావుల మహిపాల్‌రెడ్డిలను నెక్కొడ ముస్లిం కాంగ్రెస్ పార్టీ సోదరులు ముఖ్య అతిథిగా వచిప్చసిన పిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి సమక్షంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అన్వర్, మహమ్మద్ అఫ్జల్, షేక్ పాషా, అహ్మద్, హుస్సేన్, షఫీక్, అజీస్, మహబూబ్‌అలీ, ఖాజా మియా, అమాన్, సలీ, బోలే షావలి, నసీం, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

-మరిపెడ సిఐ హతిరాం

మరిపెడ,జూన్21,ప్రభాతవార్త



యోగతోనే ప్రతి మనిషికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అదేవిధంగా మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందని ఒత్తిడితో కూడుకున్న పోలీసులకు మానసిక ఆరోగ్యం ప్రధానమని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతిరాం అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హార్ట్‌పుల్‌నెస్ ఆద్యాత్మిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పోలీసులకు యోగా, ద్యాన శిక్షణను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి యోగా తప్పనిసరి అన్నారు. యోగాసనాలు, ప్రాణయామం, ముద్రలు, ద్యాన కార్యక్రమంలో పోలీసులు చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్, ఝాన్సీ, విజయ్‌రామ్, ద్యానశిక్షకులు నరేందర్, జనార్ధనాచారి, శ్రీనివాస్, యాదగిరి పోలీసులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి

మరిపెడ,జూన్21,ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి సంతూల్య ఆహారం అందిస్తున్న అంగన్వాడి కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటిలోని బ్యాంకు కాలనీ అంగన్వాడి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరభ్యాసం చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే పిల్లల రోగనిరోదక శక్తి పెరుగుతుందన్నారు. గర్భిణీలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లోనే భోజనం చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సమయపాలన పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను వినియోగించుకునే విధంగా ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ మాధవి, రాధిక, శృతి తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శిగా కొండ్ర ఎల్లయ్య

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్21,ప్రభాతవార్త



ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శిగా కొండ్ర ఎల్లయ్య మాదిగను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్యమాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెదాసి మోహన్‌లు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం కొండ్ర ఎల్లయ్య మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో నన్ను ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శిగా నియమించినందున రాష్ట్ర అధ్యక్షుడు పాపయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ మోహన్, జాతీయ నాయకులు గుర్రాల శ్రీనివాస్, శంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మార్పిఎస్ సంఘం బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

*ఇనుగుర్తి, జూన్ 21, ప్రభాతవార్త*



మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...కదిరే నరేష్ (40) పెద్దతండాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నాడు,శుక్రవారం తెల్లవారు ఝామున గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు.కాగ మృతునికి భార్య శిరీష,కుమారుడు ఆగస్య 11 సంవత్సరాలు,కూతురు అద్వైత 8 సంవత్సరాలు ఉన్నారు.కాగ చిన్నారులు తండ్రి మృతదేహాన్ని చూసి రోదిస్తుండటంతో గ్రామస్తులు,బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

## పురుగు మందుల షాపుల్లో తనిఖీలు

### అనుమతి లేని గోదాములో వరి విత్తనాలు నిల్వ

### కేసు నమోదు

*ఇనుగుర్తి, జూన్ 21, ప్రభాతవార్త*



పురుగుమందుల షాపుల్లో విజిలెన్స్,ఎన్ఫోర్స్ మెంట్ అడిషినల్ ఎస్పీ వరంగల్ యూనిట్ బాలస్వామి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ ఎరువులు పురుగు మందులు,విత్తనాల దుఖానాలను కేసముద్రం వ్యవసాయ అధికారితో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా తనిఖీ అధికారి మాట్లాడుతూ..అనుమతి లేని గోదాములో వరి,పత్తి విత్తనాలు నిల్వ ఉంచడంతో విత్తన చట్టం ప్రకారం సీజ్ చేసినట్లు తెలిపారు.కంపెనీకి సంబందించిన ప్రిన్సిపల్ సర్టిఫికేట్,ఇన్వాయిస్ ఉన్నప్పటికి విత్తన గోదాంకు లైసెన్స్ లో లేకపోవడంతో విత్తన సంచులను సీజ్ చేసి 6ఎ చట్టం కింద కేసునమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించినట్లు తెలిపారు.

## 6గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం

*నర్సింహులపేట,జూన్ 21,ప్రభాతవార్త*

ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిమగ్నమై ఉందని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200వందల విద్యుత్ యూనిట్లు ఉచితం,రూ.5వందలకే గ్యాస్ సిలిండర్, పంటపెట్టుబడి సాయంలతోపాటు త్వరలో మహాలక్ష్మి పథకం,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్‌కార్డులు,పంట రుణమాఫీలకు ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,యూత్ మండల అధ్యక్షులు సతీష్,ఎస్టీసెల్ అధ్యక్షులు దస్రు నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, నాయకులు తోట సురేష్, ఉప్పలయ్య, రాజేందర్, రమేష్, ఉపేందర్, యాకన్న, అనీల్, యాదగిరి, కరుణాకర్‌రెడ్డి,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు

*నర్సింహులపేట,జూన్ 21,ప్రభాతవార్త*

అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని తహశీల్దార్ నాగరాజు అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని జయపురం,కౌసల్యదేవిపల్లి,అక్కిరాల రామన్నగూడెం ఆకేరువాగు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## పల్లెప్రకృతి వనంలో యోగా కార్యక్రమం

*చిన్నగూడూరు,జూన్21,ప్రభాతవార్త*



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బృహత్ పల్లెప్రకృతివనంలో మండల పంచాయతీ వారు యోగాసనాలు వేసి యోగా డే ను ఘనంగా నిర్వహించినట్లు మండల పంచాయతీ అధికారి ఎం.రామారావు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల నిధిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్

*తరిగొప్పుల, జూన్ 21 ప్రభాతవార్త :*



మండల పరిధి రైతు సోదరులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్రికల్చర్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్ పథకంను సద్వినియోగపర్చుకోవాలని ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్స్ పథకం ద్వారా రైతులు తక్కువ వడ్డీతో వ్యవసాయ ఇంజన్లు, ట్రాక్టర్లు, పనిముట్లు తొమ్మిదిశాతం వడ్డీతో ఇవ్వడం జరుగుతుందని, ఎలాంటి మార్టిగేజ్ లేకుండా ఇంటి నిర్మాణ రుణం ఇవ్వడం జరుగుతుందని, తొమ్మిదిశాతం వడ్డీలో రైతుకు తిరిగి మూడుశాతం రాయితీ లభిస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కె.సనత్, సిహెచ్.నరేందర్, బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మన దైనందిన జీవితంలో యోగాను అంతర్భాగంగా మార్చుకోవాలి

*జనగామ టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :*

మానసిక, శారీరక, ఆధ్యాత్మిక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని యోగా శిక్షకులు గేతేష్ బజాజ్ తెలిపారు. పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం బజరంగ్ యోగా సంస్థాన్ పిలుపుమేరకు జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంటలో జనగామ వాసులు, విద్యార్థులు, పిరమిడ్ మిత్రులు పాల్గొని ఆరోగ్యవంతమైన జనగామ ఆపై ఆరోగ్యవంతమైన దేశ నిర్మాణ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈసందర్భంగా అందరూ కలిసి సామూహికంగా యోగా చేశారు. ఈసందర్భంగా యోగా శిక్షకులు గీతేష్ బజాజ్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ఆధ్యాత్మిక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని, మన దైనందిన జీవితంలో యోగాను అంతర్భాగంగా మార్చుకోవాలని తెలిపారు. అనంతరం బతుకమ్మ కుంట నుంచి నెహ్రూపార్కు వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాముఖ్యతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్ బజాజ్, పంకజ్‌బజాజ్, ఉపాధ్యాయులు, బతుకమ్మకుంట డైలీ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*నెల్లికుదురు, జూన్ 21, ప్రభాతవార్త*



ఎన్డిఏ ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజ్ చేసి విద్యార్థులతో చెలగాటమాడ్తుందని,కేంద్ర ప్రభుత్వం విధానంను నిరసిస్తూ భారత ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేపర్ లీకేజ్‌ను నిరసిస్తూ రాష్ట్రయూత్ అధ్యక్షులు శివసేనారెడ్డి,జిల్లా యూత్ అధ్యక్షులు కంకర అయ్యప్పరెడ్డి పిలుపు ఇవ్వగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మరళినాయక్ ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శేఖర్, మురళి, నవీన్, సందీప్,బాస్కర్ నాయక్, లింగమూర్తి, సుదీర్, యుగేందర్, ఉమేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలి

*దంతాలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని మండల కేంద్రానికి చెందిన సామాజిక విద్యావేత్త సేను రజేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను కలిసిఎండతీవ్రతో కూడ పనిచేస్తున్న వారికి ఉపశమనం కోసం చల్లని పానియాలు అందచేసి వారి బాదలను తెలుసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం అయాం నుండి దాదాపు 10నెలలుగా కార్మికులకు వేతనాలు అందకపోవడంతో వారివారి కుటుంబాలు రొడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కణికరించి వేతనాలు అందచేసి వారి ఇబ్బందులను తొలగించాలని కోరారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

*ఇనుగుర్తి, జూన్ 21, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పెద్దబస్టాండ్ ఆవరణలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,ప్రధాన కార్యదర్శి రాము,సలీం,ఎంపిటీసీ మంగిలాల్,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,బేతుమల్ల చంద్రయ్య,గుజ్జునూరి బాబురావు,తమ్ముడపల్లి కుమార్,చిన్నాల కట్టయ్య,గుండు నాగయ్య,పింగిలి శ్రీనివాస్,జాటోతు వీరన్న,యనమల దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సర్ 13వ వర్ధంతి



నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త

తెలంగాణ సిద్ధాంత కర్త,ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ 13వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ మరియు మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఇర్ల నరసింహరాములు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, 1వ వార్డు కౌన్సిలర్ తిరుమల, సదానందం, పట్టణ ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, 3వ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి, 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు, మద్దెల సాంబయ్య, నాగరాజు, పల్నాటి సందీప్, బొల్లపల్లి కమల్, వినయ్, అజయ్, దేవోజు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్‌సార్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రిన్సిపాల్ కూరోజు దేవేందర్ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం జయశంకర్‌సార్ 13వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కర్త, తెలంగాణ పితామహుడు అన్నారు. తన జీవితాంతం తెలంగాణ ఉద్యమం కోసమే, తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసమే పనిచేశాడన్నారు. విద్యార్థిగా ఉన్నప్పటి నుండే తెలంగాణ బావాజాలాన్ని తెలంగాణ ప్రజలకు వ్యాప్తి చేయడంలో ఎంతగానో కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, సుకుమార్, సోమారాణి, ప్రభాకర్, రాజు, సమత, శారధ, కోటి, కిరణ్, బషీర్, రమేష్, విజేందర్, సందీప్, అనిత, ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో....

తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ జాతి పిత ప్రొఫేసర్ జయశంకర్‌సార్ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టుసాంబయ్య మాట్లాడుతూ నా రాష్ట్రం నా హక్కు అనే నినాదంతో తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపి తెలంగాణ ప్రజలను ఒక్కతాటిపై నడిపించిన మూల పురుషుడు జయశంకర్‌సార్ అని వారు గుర్తు చేశారు. నాడు భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆజాద్ హింద్ ఫౌజ్ సైనికులను తయారు చేసిన సుభాష్‌చంద్రబోస్‌లాగా తెలంగాణ ఉద్యమాన్ని సైతం అదే పటిమతో ప్రతి గ్రామంలోని ఉద్యమ సైనికులను తయారు చేసిన మహనీయుడు సార్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పరికి నవీన్, బత్తుల బిక్షపతి, తాటికొండ సుదర్శన్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### ఐక్య విద్యార్థి సంఘాలు

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త

నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం బేస్తామని ఐక్య విద్యార్థి సంఘాలు స్పష్టం చేశారు. పరీక్షను సజావుగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ విఫలమైందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు జయ్యారపు అఖిల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల రోజు రిజల్ట్స్ ఇస్తే ఎవరు పట్టించుకోరని అదే రోజు నీట్ ఫలితాలు ఇచ్చినట్లు ఆరోపించారు. బిజెపి పలిత రాష్ట్రాల్లోనే పేపర్ లీకేజీ జరిగినట్లు స్పష్టంగా తెలుస్తుందన్నారు. బీహార్ గుజరాత్, హర్యాణలో పేపర్ లీకేజీ జరిగిందని ఆధారణతో సహాయ బయటికి వచ్చాయన్నారు. ఆరెస్ట్ చేసిన వారిలో కొందరు స్పష్టంగా రూ.30లక్షలకు అమ్మినట్లు చెప్పడాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పలు డిమాండ్లు చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి ఎంక్వయిరీ జరిపించాలన్నారు. నీట్ పరీక్షను రద్దు చేయాలని, నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు. నీట్ పరీక్ష నిర్వహించడంలో ఎన్టీఏ విఫలమైందని దాన్ని బ్యాన్ చేయాలన్నారు. నీట్ విద్యార్థులకు ఆ పిల్లల తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం, మోడి క్షమాపణ




చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు జయ్యారపు అఖిల్, ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి ప్రార్థసారథి, ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గుర్రం అజయ్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్‌కుమార్, ఎన్డీఏ నాయకులు ఇమ్మడి రంజిత్, దూపటి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మహబూబాబాద్,జూన్21,ప్రభాతవార్త



అనుమానాస్పద స్థితిలో మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని సోమ్లతండాలో శుక్రవారం చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సోమ్లతండాకు చెందిన అనిత తన భర్త గత మూడు సంవత్సరాల క్రితం మరణించడంతో మనస్తాపంలో ఉండగా తన ఇంటికి అదే గ్రామానికి చెందిన గుగులోతు బిచ్చు తరుచుగా వచ్చి పోతుండడంతో చుట్టుప్రక్కల వారు ఎమైనా అనుకుంటారేమోనని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. మృతురాలికి కూతురు, కుమారుడు ఉన్నారు. కూతురు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.-కాగా అంతకుముందు మృతురాలు అనిత కూతురు మీడియా ముందు మాట్లాడుతూ తన తల్లి మరణానికి అదేగ్రామానికి చెందిన గుగులోతు బిచ్చు కారణమని చెప్పింది. ఇటీవల రైతుబందు పడడంతో వచ్చిన డబ్బులతో మద్యం సేవించి బాగా కొట్టి ఊరేసి చంపాడని కూతురు చెప్పడం గమనార్హం. అదే అమ్మాయి మార్చిమార్చి చెప్పడం వెనుక ఆంతర్యం ఎంటో తేలాల్సి ఉంది.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నెక్కొండ, జూన్ 21, ప్రభాతవార్త


నేడు ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు 132/33 కేవీ నెక్కొండ సబ్‌స్టేషన్ నందు మెయింటెయిన్స్ కలదని విద్యుత్ శాఖ ఏడీ ఐలయ్య తెలిపారు. కావున నెక్కొండ మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు తెలిపారు.

# నీట్ విద్యార్థులకు మోడీ క్షమాపణ చెప్పాలి

### -కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి
### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు

నర్సంపేట, జూన్ 21, ప్రభాతవార్త

జాతీయ పరీక్షల నిర్వాహణ సంస్థ నిర్వహించినటువంటి నీట్ పరీక్ష అక్రమాలపై నీట్ విద్యార్థులకు ప్రధానమంత్రి మోడి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అదికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు డిమాండ్ చేశారు. నేడు నీట్ విద్యార్థులకు అండగా కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరీక్ష పవిత్రతను భంగం చేసిందని నీట్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని దుయ్యపట్టారు. విద్యావ్యవస్థను బిజెపి ప్రభుత్వం పూర్తిగా ధ్వంసం చేసిందని దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహిస్తూ రాజీనావ వా చేయాలని, బిజెపి పాలిత ప్రాంతాల్లో ధనార్జనే లక్ష్యంగా విద్యా వ వ్యవస్థ అక్రమ సంపాదన ఆస్థిగా కేంద్ర మంత్రులు, భావిస్తున్నారని మండిపడ్డారు. సన్యాసుల చుట్టు తిరిగే సోయి నీట్ విద్యార్థుల భవిష్యత్‌పై బిజెపి మంత్రులకు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నీట్ పరీక్ష ప్రపంచ ప్రఖ్యాతిని గావించిందని నేడు భిజెపి ప్రభుత్వంలో విద్యార్థుల భవి ష్యత్‌ను అందకారం చేస్తున్నారని అక్రమాలపై స్వతంత్ర కమిటీతో దర్యాప్తు చేయించాలని లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిన ఎన్‌టీఏను పూర్తి రద్దు చేయాలని, నీట్ పరీక్షను రద్దు చేసి నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ కేంద్ర మంత్రులు ఇప్పటి వరకు నీట్ అక్రమాలపై నోరు సిగ్గుచేటని పేర్కొన్నారు.



# రైతు నేస్తం సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్దే ధ్యే యంగా ఏఐసిసి అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మ్యాని ఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అభయహస్తం పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పకడ్బంధీగా అమలు చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి రైతు నేస్తం అయ్యాడు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన విషయం విధితమే. నూటికి 70 శాతంపైగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్న కర్షకుల కన్నీటిని తీర్చడానికి రైతు రుణమాఫీ చేస్తామని నాటి స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం నాడు ఏక కాలంలో లక్షరూపాయలు రుణమాఫీ చేసిన విషయం విధితమే. కాగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా అన్నదాతలను ఆదుకుంటామని రూపాయలు 2లక్షల రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేస్తామని అభయహస్తంలో భాగంగా రాష్ట్ర రైతంగానికి ఇచ్చిన హామీ ప్రకారం ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొడుతూ ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం విధితమే. కాగా రైతు రుణమాఫీపై అవాక్కులు పేలుతున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీల నోరు మూయించడానికి శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతు రుణమాఫీపై రాష్ట్రమంత్రి వర్గం నిర్ణయం తీసుకోగా తెలంగాణ రాష్ట్ర రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 15లోపు దఫల వారిగా రైతుల పక్షాన సుమారు 39వేల కోట్ల పైచిలుకు రైతులు తీసుకున్న రుణాన్ని దశల వారిగా బ్యాంకర్లకు చెల్లిస్తామని మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడంతో




రైతాంగం బలే కుషిగా ఉన్నారు. ఇప్పటికే అసెంబ్లీ లోక్‌సభ పట్టభద్రుల ఎన్నికల్లో వరుస విజయాలను సాధిస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ తద్వరలో జరుగబోయే సర్పంచ్ ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ సత్తా చాటడానికి కాంగ్రెస్ వ్యూహరచన చేస్తున్నట్లుగా తెలు స్తుంది. ఏదేమైనా అన్నదాతలకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చడంతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి

వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాదులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, మున్సిపల్, విద్యాశాఖ, సంక్షేమశాఖ, సంక్షేమ హాస్టళ్ల అధికారులు సమ న్వయం చేసుకుంటూ సీజనల్ వ్యాదులను అరికట్టాలని సూచించారు. పారి శుద్య నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టి ప్రజలు డెంగీ, మలేరియా, చికున్ గునియా లాంటి వ్యాదుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. డ్రైనేజీలు ఎప్పటికప్పుడు శుభ్రపరుచాలన్నారు. నీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని సూచించారు. నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్‌బాల్స్ వేయాలని, దోమలు రాకుండా ఫాగింగ్ చేయాలని తెలిపారు. వారానికి రెండు రోజులు డ్రైడే నిర్వహించాలన్నారు. ముఖ్యగా పరిసరాల పరిశుభ్రత పాటించాలనాౖను. దోమలు, ఈగల వ్యాప్తి కారణంగా వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని అలా జరుగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పంచాయతీరాజ్, అంగన్వాడి, ఆశా, స్వయం సహాయక సంఘాలతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రోగ్రాం అధికారులు సందర్శన



ప్రణాళికలు రూపొందించుకొని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రోజువారిగా యాక్షన్‌ప్లాన్ నివేదికలు రూపొందించి అందజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతిబాయి, డిప్యూటి సీఈవో నర్మద, డిడి ఎర్రయ్య, సంక్షేమ అధికారి వరలక్ష్మి, డిపిఓ హరిప్రసాద్, ఎస్.సి, మైనార్టీ సంక్షేమ అధికారులు బాలరాజు, శ్రీనివాసరావు, డిఈవో రామారావు, మిషన్ భగీరథ ఈఈ కిషన్‌రెడ్డి, అడిషనల్ డిఆర్‌డిఎ శాంతికుమారి, డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, మున్సిపల్ కమిషనర్లు నరేందర్, నరేష్‌రెడ్డి, రంజిత్, ప్రోగ్రాం అధికారులు బిందుశ్రీ, డాక్టర్ సుధీర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, హెల్త్ ఎడ్యుకేటర్‌లు కె.వి రాజు, పురుషోత్తం, డిడిఎం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించాలి

మొదటి పేజీ తరువాయి

గిరిజన ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించాలని, స్వయం ఉపాధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు, జాటోతు హుస్సేన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డా. శబారీష్, ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లాలో గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, వైద్య తదితర సదుపాయాల వివరాలను అధికారులను జాతీయ కమీషన్ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాటోతు హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ తెగల సాంఘిక ఆర్థిక అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని, వారి హక్కుల పరిరక్షణకై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలని, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రూపొందించిన ప్రణాళికలను షెడ్యూల్డ్ కులాల వారికి అందే విధంగా చూడాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ఉండే గ్రామాలకు సదుపాయాలు రవాణా, విద్యుత్, వైద్యం, విద్య, త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో చదువుతున్న విద్యార్థుల పూర్తి వివరాలను సేకరించాలని, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి తదితర అంశాలను తెలుసుకునే విధంగా సర్వే నిర్వహించాలని తెలిపారు. అధికారులు గిరిజన ప్రాంతాలలో పర్యటిస్తూ పరిశీలిస్తూ వారి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని జాటోతు హుస్సేన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర మాట్లాడుతూ ములుగు జిల్లాను అధికారుల సమన్వయంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక



ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ సూచన మేరకు ములుగు జిల్లాలో మొదటి సారిగా విద్య పూర్తి చేసిన యువతీ యువకులపై ప్రయోగాత్మకంగా సర్వే ప్రకారం వివ రాలు నమోదు చేస్తామని అన్నారు. ములుగు ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పే ఉద్దేశ్యం ఉన్నవారికి పూర్తి సహకారం అందించడం జరుగుతుందని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఐటిడిఏ స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ద్వారా 1936 మంది యువతీ యువకులు ఉపాధి పొందారని వివరించారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఐటిడిఏ గిరిజన మహిళలకు సంఘాలు ఏర్పాటు చేసి కుటీర పరిశ్రమలు నెలకొల్పి వారి ఆర్థికాభివృద్ధిని మెరుగు పరచడానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు జాటోతు హుస్సేన్ జాకారం వైటిసి జాకారం ట్రైబల్ యూనివర్సిటీని సందర్శించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఐటిడిఏ అసిస్టెంట్ ఏపిఓ వసంతరావు, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగా ద్వారా ఒత్తిడిని జయించవచ్చు

## -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



ఒత్తిడిని జయించడానికి యోగా అవసరమని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటి కాలంలో ప్రతి ఒక్కరూ ఉరుకుల పరుగుల జీవితం గడుపుతూ నిత్యం ఏదో ఒక పని ఒత్తిడికి గురవుతూ మానసిక, శారీరక రుగ్మతల బారిన పడుతున్నారని అన్నారు. ప్రతి రోజు యోగా, ప్రాణాయామం చేయడం వల్ల ఒత్తిడిని జయించి శారీరకంగా మానసికంగా దృడంగా తయారవుతారని అన్నారు. పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వరం యోగా ఆసనాలు అని, చిన్నా, పెద్దా అనే వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరు రోజు వారి దైనందిన జీవితంలో ఒక గంట పాటు క్రమం తప్పక యోగా కోసం కేటాయిస్తే ప్రాణాంతక వ్యాధుల బారి నుండి రక్షణకు అవకాశం ఉంటుందని అన్నారు. మన దేశంలో పుట్టిన యోగా నేడు అంతర్జాతీయ స్థాయి ఖ్యాతిని గాంచిందని, విదేశీయులు సైతం యోగా చేయడం తప్పనిసరి చేసు కున్నారని తెలిపారు. మానసిక స్థితిని అదుపులో ఉంచుకోవడానికి, వత్తిడిని అదుపులో ఉంచుకోడానికి, పరిపూర్ణతతో, ఉల్లాసంగా ఉండటానికి యోగా మంచి సాధనంగా పని చేస్తుందని అన్నారు. నేటి రోజుల్లో ఆయుష్షు పెరిగింది కానీ అనేక వ్యాధులతో మనిషి బాధపడుతున్నాడని, మానసిక స్థితి తగ్గిపోతున్నదని, వ్యాధి నియంత్రణ శక్తికి క్రీడలు, వ్యాయామం, యోగా లాంటివి అలవాటు చేసుకో వాలన్నారు. అనంతరం యోగా గురువు మాధవాచారిని అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ధికారి డాక్టర్ మధుసూదన్, ఆయుష్ విభాగం డాక్టర్ తనుజా రాణి, డిపిఆర్వో శ్రీనివాస్, డిఆర్డీఓ నరేష్, ఉప వైద్యాధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణ కోసం పూజలు

గూడూరు, జూన్ 21, ప్రభాతవార్త



వర్షాకాలం ప్రారంభమై రోజులు గడుస్తున్నా గూడూరు ప్రాంతంల వరుణుడి కరుణ ప్రసరించడంలేదని, వ్యవసాయ సాగు అదను దాటిపోకముందే సకాలంలో వర్షాలు కురియాలని గూడూరు పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన రైతు కుటుంబాలు వానదేవుడిని వేడు కున్నాయి. ఈమేరకు శుక్రవారం పట్టణ సమీపంలోని అటవీ ప్రాంతంలోకి వనభోజనాలకు వెళ్లిన గొల్లగూడెంకు చెందిన కురుమ కుటుంబాలు అక్కడ అడవితల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు వేసి కప్పతల్లి ఆటలు ఆడారు. వర్షాలు కురిపించు వరుణదేవుడా అంటూ తమ పాటల ద్వారా వేడుకున్నారు. ప్రతి సంవత్సరం వర్ష రుతువులో వర్షాలు సకాలంలో కురియాలని, పాడిపంటలు సమృద్ధిగా ఇవ్వాలని దేవుడిని కోరుకుంటూ ప్రతియేటా వనభోజనాలకు రావడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని గొల్లగూడెంకు చెందిన కురుమకుల పెద్దలు తెలిపారు.

## నకిలీ విత్తనాలు

# విక్రయిస్తే చర్యలు

దుగ్గొండి, ప్రభాతవార్త

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి చిలువేరు రమేష్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఎరువులు విత్తనాల షాపులను తనిఖీ చేశారు. షాపుల వద్ద ధరల పట్టికను రాసి పెట్టాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే రైతులకు తప్పకుండా బిల్లులు ఇవ్వాలన్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ రశీదు పుస్తకాలను పరిశీలించారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

*పాలకుర్తి, జూన్ 21 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు దుంపల సంపత్ ఆధ్వర్యంలో యోగ గురువు పెండ్లిరాజు, చిలుకమారి సోమేశ్వర్ తహసీల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, నియోజకవర్గ కిసాన్ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, ఈరవెన్ను ఎంపీటీసీ యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, కదుదల నిరంజన్, పబ్బ సంతోష్; ఈర్లరాజు, అమరేందర్, రవి, శ్రవణ్ పాల్గొన్నారు.

## ఆర్డీఓను కలిసిన శ్రీపతిపల్లి గ్రామ రైతులు

*చిల్పూర్, జూన్ 21 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ రైతులకు 1990లో కాంగ్రెస్ ప్రభుత్వం 40మందికి ఒక్కో ఎకరం చొప్పున ఇవ్వగా సర్వే నెంబర్ 63.69గల పట్టా నెంబర్ భూమిని సంతకాలు ఫోర్జరీ చేసి అమ్మినందున ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీవో వెంకన్నతో మాట్లాడి సీలింగ్ భూమి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోను కలిసి బాదిత రైతులు సమస్యను వివరించారు. అనంతరం ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ విచారణ చేయించి న్యాయం చేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకడు మాలోతురాజు, గ్రామశాఖ అధ్యక్షుడు పోలబోయిన నరేష్, నియోజకవర్గసోషల్ మీడియా నాయకులు రంగురమేష్, మోతె మహేష్, ఉపేందర్, పల్లపు కనకయ్య, మోతె రజనీకాంత్, టేకులపల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాపురం నిర్వాసితులకు పూర్తి పరిహారం అందిస్తాం

### -భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్

*మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో కాపురం గ్రామాన్ని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ ను కలిసిన కాపురం నిర్వాసితులు ఉపరితల బొగ్గు గనులలో సర్వం కోల్పోయిన తమకు ఇండ్లకు మాత్రమే పరిహారం లభించిందని ఇంటి చుట్టూ ఉన్న ఖాళీ స్థలానికి ఎలాంటి నష్టపరిహారం అందలేదని ఆర్డీవోకు వివరించారు. నిర్వాసితుల సమస్యపై స్పందించిన ఆర్డీవో గ్రామ కంఠంలోని 6.31 అబాది భూమిని పరిశీలించడం జరిగిందని ఇట్టి సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికుమార్, ఆర్ఐ రాజశేఖర్, సర్వేయర్ సురేష్, జూనియర్ అసిస్టెంట్ నరేష్, ఏ ఎమ్ ఆర్ కంపెనీ ప్రతినిధులు మూర్తి, మల్లేష్ మరియు కాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు

*గణపురం, జూన్ 21, ప్రభాతవార్త*



మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో, అధికారులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆదర్శ పాఠశాల, జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రోభెల్ హై స్కూల్, శ్రీ నారాయణ హై స్కూల్ పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా చెల్పూర్ జీపీ అమృతసరోవర్ దగ్గర నిర్వహించిన యోగా డే వేడుకల్లో డిఆర్డిఓ నరేష్, ఎంపీడిఓ భాస్కర్,ఏపీవో,పంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, ఈసి రాజు, టి ఏ శ్రావణ్, మండలంలోని గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ అంతర్జాతీయ యోగా డే వేడుకల్లో పాల్గొన్నారు.

## పోలీసుల దాతృత్వం

### -అదుపు తప్పి పడిపోయిన వ్యక్తిని ఆసుపత్రికి తరలింపు

*చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని గ్యాస్ గోదాం మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి భూపాలపల్లి పట్టణానికి చెందిన సింగరేణి కార్మికుడు జొన్నల లింగయ్య పడిపోయాడు. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ పరిస్థితిని గమనించి కానిస్టేబుళ్లను పురమాయించాడు. అచ్చ నవీన్, గుండా లింగన్న అనే కానిస్టేబుల్స్ క్షతగాత్రున్ని అక్కున చేర్చుకొని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పోలీసుల దాతృత్వానికి గ్రామస్తులు, బాధితుడు, బంధుమిత్రులు పోలీసుల సేవలను కొనియాడారు.

## కురిసిన వర్షం రైతుల హర్షం

### -పత్తి గింజలకు ప్రాణం పోసిన వర్షం

*మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు ఇతర గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో వేల రూపాయలతో పత్తి గింజలు కొనుగోలు చేసి చేలతో నాటిన రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు. గడిచిన కొన్ని రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో విత్తనాలు నాటి ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభించిందని చెప్పవచ్చు, ఏదేమైనా ముందు ఊరించిన వర్షాఉ జూన్ 20 దాటిన ఆశించినంత కురియకపోవడంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు.

## అపూర్వం పూర్వ విద్యార్థినీల సమ్మేళనం

*చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2016-2017, 2017-2018 పదవ తరగతి పూర్వ విద్యార్థినిలు ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం ఆకట్టుకుంది. రెండు బ్యాచ్ లకు చెందిన విద్యార్థినిలు పాఠశాలలో కలుసుకొని,గత అనుభావాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థినిలు పాఠశాల ఉపాద్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థినిల మనోభావాలను తెలుసుకున్న స్పెషల్ ఆఫీసర్ సుమలత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరి అనుభవాలను, అధిగమించిన సమస్యలను తెలుసుకొని పూర్వ విద్యార్థులు ఘనంగా సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు కీర్తి, రవళిక, అర్చన, సృజన, నాగలక్ష్మి, అనుషా, శ్రావణి, చంద అక్షర, రమ్య, రవళి, సమ్య, శ్రీహర్ష, కవిత, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి

*భీమదేవరపల్లి, ప్రభాతవార్త :*



తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఘననివాళులు అర్పించారు. శుక్రవారం డా.ఎదులాపురం తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయశంకర్ వర్ధంతి వేడుకలను జడ్పీటీసీ వంగ రవి, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య అతిధులుగా హాజరై జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించి తెలంగాణ సాధించాలంటే భావజాలాన్ని వ్యాప్తి జరగాలని ప్రగాఢంగా భావించిన ఉద్యమ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మండల సురేందర్ శనిగరం, సదానందం, అప్పని భిక్షపతి, సాధణ మాడుగుల అశోక్, అంబాల చక్రపాణి, తాళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ యోగా దినోత్సవం

*భీమదేవరపల్లి, ప్రభాతవార్త :*

మాజీ ప్రధాని పి.వీ. స్వగ్రామ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం వంగరలోని ప్రాథమిక ఉన్నత ప్రభుత్వాసుపత్రిలో డా.రెహమాన్ డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో ఆసుపత్రి పరిదిలోని గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది ద్వారా యోగా దినోత్సవం నిర్వహిస్తూ ప్రతి వ్యక్తి యోగా చేయడం వల్ల శారీరక మానసిక ఒత్తిడి నుంచి మానసిక ప్రశాంతత పొందడం యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఒత్తిడి నుంచి మానసిక ప్రశాంతత పొందం కోసం దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి పొందినందుకు యోగ తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, విమలకుమారి, కేఎల్ఎన్ స్వామి, సుధాకర్, సుధీర్, యాకూబ్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రున్ని దర్శించుకున్న మంత్రి బండి

*భీమదేవరపల్లి, ప్రభాతవార్త :*



తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర దేవస్థానానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. శుక్రవారం కేంద్రమంత్రి బండి సంజయ్ మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరు బస్టాండ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కొత్తకొండ దేవస్థానం దేవస్థానం ఆలయ ఈవో కిషన్‌రావు ఆధ్వర్యంలో వేదపండితులు మంత్రచ్చోరణాలతో పూర్ణకుంభంతో ఆలయ ప్రదక్షిణ చేసి అనంతరం ప్రత్యేక పూజలు జరిపి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇనగాల పెద్దిరెడ్డి హుస్నాబాద్, బీజేపీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నప్పరెడ్డి సురేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ, భీమదేవరపల్లి, మండల బేజీపే అధ్యక్షుడు పృధ్వీరాజ్‌గౌడ్, మండల బీజేపీ పార్టీ ప్రధాన కార్యదర్శి గోదెల సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబిర్, కవిత, బీజేపీ కార్యకర్తలు, దొంగల కొమురయ్య, ఊసకోయిల కిషన్, అయితే సాయి, తేజ, బండారి కరుణాకర్, పులుగు కరుణాకర్‌రెడ్డి, తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహారా కార్యకర్తల కేంద్రమంత్రికి వినతిపత్రం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*



సహార్ ఇండియా కార్యకర్తలు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం ముల్కనూర్ చౌరస్తా వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి సహారా కార్యకరత్లఉ సహారా ఇండియా ఖాతాదారులకు చెల్లింపునకు కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరంలో జూలైలో 5వేల కోటులన అమిత్ షా సిఆర్‌సిఎస్ ద్వారా రిఫండబుల్ ఫోర్టుల్ ఆవిష్కరించారు. కానీ ఇప్పటివరకు 500 కోట్లు కూడా చెల్లించకపోవడంతో ఖాతాదారులు సహారా ఏజెంట్లను చిన్న చూపు చూస్తూ భౌతిక దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే 40 సంవత్సరాల నుండి నమ్ముకుని సహారా ఇండియాలో పని చేస్తున్న వారిని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని మంత్రిని వేడుకున్నారు.

## రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాతురి వెంకన్న మాదిగ

**-హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు మేకల చేరారు**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సాతురీ వెంకన్న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ఆదేశాల మేరకు ఎల్కతుర్తి మండలానికి అరుదైన గౌరవం దక్కిందని వెంకన్న ఈ సందర్భంగా అన్నారు. వెంకన్నకు మండలం నుండి పొలిటి బ్యూరో ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ నాయకులు, దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, గడ్డం రఘు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళను సద్వినియోగం చేసుకోండి

**-ఎర్రోళ్ల చైతన్య**

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల పరిధిలోని నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చైతన్య తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈనెల 24న హుస్నాబాద్‌లో నిర్వహించే జాబ్ మేళకు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత హాజరై సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ మేళాకు దాదాపు 600 కంపెనీల ్రతినిధులు హాజరై విద్య అర్హతను బట్టి పలు కంపెనీల్లో ఉద్యోగాల్లో చేరవచ్చని ఈ సందర్భంగా ఎర్రోళ్ల చైతన్య మీడియాతో అన్నారు.

## దామేర హెల్త్ సెంటర్‌లో యోగా చేసిన వైద్య సిబ్బంది

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండలంలోని దామేర గ్రామంలో నేషనల్ యోగా దినోత్సవ సందర్భంగా దామెరలోని హెల్త్ సెంటర్‌లో యోగాను ఏర్పాటు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ అరవింద్ తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మంచి నైపుణ్యత ఉంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరవింద్‌తో పాటు ఏఎన్ఎం సుజాత, చిట్యాల సవంత, ఆశా వర్కర్లు, ఎంపీటీసీ గొర్రె ఆదాము, గ్రామస్తులు యోగా దినోత్సవం సందర్భంగా వారు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికిన నేతలు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండల కేంద్రములో అంబేద్కర్ చౌరస్తాలో కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికిన బీజేపీ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసిన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలాన్ని అభివృద్ధి దశలో తీసుకువెళ్లి అభివృద్ధి చేసే బాధ్యత నాపై ఉందని, ప్రజలు కార్యకర్తలను కంటికి రెప్పలాగా చూసుకుంటానని, అభివృద్ధి లక్ష్యంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి జెస్‌ఆర్, మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, దయాకర్ యాదవ్ పాల్గొన్నారు.



## నాటు సారా తయారీదారులపై కఠిన చర్యలు తప్పవు

**-కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్**

*మల్హర్‌రావు, జూన్ 21, ప్రభాతవార్త*

మండలంలోని పెద్ద తుండ్ల గ్రామపంచాయితీ పరిధిలో గల గాదంపల్లి మరియు దుబ్బపేట గ్రామాలలో శుక్రవారం కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది మరియు ఎక్సైజ్ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో గుడుంబా తయారికి ఉపయోగించే పరికరాలను భారీగా పట్టుకొని, ధ్వంసం చేయడం జరిగిందని పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా నాటు సారా తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు ముఖ్యంగా యువకులు అసాంఘిక కార్యక్రలాపాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ఎస్సై నరేష్ యువతకు పిలుపునిచ్చారు.

## జూకల్ గ్రామంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు..

**-అక్రమంగా నిల్వచేసిన 64.20 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం పట్టివేత...**

**-ఇద్దరిపై కేసు నమోదు**

*చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త*

మండలంలోని జూకల్ గ్రామంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు శుక్రవారం మెరుపు దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉన్న 64.20 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. రిటైర్డ్ ఏసీపీ అధికారులు ప్రభాకర్, లక్ష్మారెడ్డి, లు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి గ్రామంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని సమాచాం మేరకు దాడులు నిర్వహించినట్లు దాడుల సందర్భంగా గ్రామానికి చెందిన కొమ్ము రవి వద్ద 13.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించాయని, అలాగే గ్రామానికి చెందిన మోలుగురి రాజు వద్ద 50.70 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం నిలువ చేసి ఉండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా బియ్యాన్ని వ్యాపారస్తుల వద్ద కొనుగోలు చేసి నిలువచేసిన ఇద్దరిపై 6ఏ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. దాడుల్లో ఎస్సైలు జంగయ్య, కృష్ణ, డిసిఎస్ఓ నరసింగ రావు, సివిల్ సప్లై డిఎం రాఘవేందర్, ఆర్ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు

**-దాడుల్లో 600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**-20 లీటర్ల గుడుంబా సీజ్**

**-ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు**

*గణపురం, జూన్ 21, ప్రభాతవార్త*

మండలంలోని బస్వరాజుపల్లి, గొల్లపల్లి గ్రామాలలో గుడుంబా స్థావరాలపై పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. గ్రామాలలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తూ సరఫరా చేస్తున్న ఇళ్లపై దాడులు నిర్వహించి 20 లీటర్ల గుడుంబా సీజ్ చేశారు. అదేవిధంగా 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీకి ప్రోత్సాహిస్తు గుడుంబా సరఫరా చేస్తున్న ఐదుగురు వ్యక్తులపై మూడు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ...మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన, అక్రమ సరఫరా చేసిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ లింగాగౌడ్, గణపురం ఎస్సై సాంబమూర్తి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారుల దాడులు

*చిట్యాల, జూన్ 21, ప్రభాతవార్త*

మండలంలోని పాశిగడ్డ తండా గ్రామంలో నిషేదిత గుడుంబా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్, సివిల్ పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారు. గ్రూపులుగా విడిపోయి గ్రామాన్ని చుట్టుముట్టారు. దాడుల సందర్భంగా 25 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని, 150 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. గుడుంబా తయారీ చేస్తున్న గ్రామానికి చెందిన జరుపుల రమేష్, లావుద్య సునీత, లావుద్యా రాములు, లావుద్య సరోజన లను అదుపులోకి తీసుకొని, ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు, సెకండ్ ఎస్సై శాఖాన్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ నవీన్, అస్లాం, లింగన్న, ప్రశాంత్, లలిత, శ్రావణి, ఎక్సైజ్ కానిస్టేబుల్ విష్ణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.